www.vaarthavedhikasurya.com


# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 117 | ఆదివారం | 23, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## పూల రవీందర్‌ను గెలిపించండి



నల్లగొండ టౌన్,ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య): పూల రవీందర్ కు బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఉపాధ్యాయులందరు మద్దతుగా నిలిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి కాశయ్య గౌడ్ కోరారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ నెల27న జరిగే నల్లగొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో బహుజన వాదాన్ని వినిపించాలని, భవిష్యత్ తరాల కోసం బీసీల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేశపోయిన శంకర్,ముదిరాజ్ ఆర్థిక శాఖ కార్యదర్శి శ్యాంసుందర్,బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు గోవర్ధన్,దాగిళ్ళ శ్యాంసుందర్, అంజయ్య, రాజపేట అజయ్,మామిడి సత్తయ్య, జేరిపోతుల శంకర్ గౌడ్, నకిరేకంటి లాలయ్య గౌడ్,వీరమల్ల నాగరాజు గౌడ్, జిల్లా ఆదినారాయణ, సురిగి యాదగిరిపాల్గొన్నారు.



## బీసి జనగణనను ఏ సర్వేతోనూ పోల్చలేరు

- కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని ప్రతి ఇంటికి ప్రచారం చేయండి
- ప్రజా భవన్‌లో బిసి నేతల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య): ఈ దేశంలో ఇప్పటివరకు బీసీ జన గణన సైంటిఫిక్ గా తేల్చలేదు. మొదటిసారి తేల్చింది తెలంగాణ ప్రభుత్వమే. రాష్ట్ర ప్రభుత్వం చేసిన బీసి జనగణనను ఏ సర్వే తోనూ పోల్చలేరు. 2011లో జరిగిన జన గణన లో కేవలం ఎస్సీ, ఎస్టీ, ఇతర జనాభా లెక్కలే తేల్చారు. కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే అధి కారికం కాదు. దానిని క్యాబినెట్ లో పెట్టలేదు, శాసనసభలో చర్చకు పెట్టలేదు. కాబట్టి అది చెల్లుబాటు కాదు. దేశంలో మొదటిసారి బీసీ జనాభాను అధికారికంగా లెక్క తేల్చి ముద్ర వేశాం. దీనిని ఆయా వర్గాల ప్రయోజనం కోసం ఎలా ముందుకు తీసుకువెళ్లాలనేది బీసీ ప్రజా ప్రతినిధులు, సంఘాలు ఆలోచన చేయాలి.

బీసీ సర్వే అధికారికంగా జరగడం మూలంగా టిఆర్ఎస్ కు నష్టం. కాబట్టి సర్వే బాగాలేదని ప్రచారం చేసి బీసీ లబ్ధిదారులకు ప్రయోజనం దక్కకుండా ఆ పార్టీ రాజకీయం చేస్తుంది. తెలంగాణలో బీసీ సర్వే విజయవంతం అయితే దేశవ్యాప్తంగా చేయాల్సి వస్తుంది. బీజేపీ పై ఒత్తిడి పెరుగుతుందని ఆ పార్టీ నేతలు సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పై ఒత్తిడి ఉన్నప్పటికీ. రాహుల్ గాంధీ నా నాయకుడు ఆయన ఏ జెండానే నా ఎజెండా. నాకు వచ్చిన ఉద్యోగాన్ని సామాజిక న్యాయం చేయడానికి ఉపయోగిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. వారికి నా అభినందనలు. సర్వే పారదర్శకంగా జరగాలని, ఈ అంశాన్ని సీరియస్గా తీసుకోవాలని, ఎక్కడ రాజీ పడవద్దని ప్రణాళిక శాఖ చూస్తున్న నాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారు.

సర్వేపై ఎవరు ఏ ప్రశ్న అడిగినా అధికారి కంగా సమాధానం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అన్ని ఆధారాలు అధికారికంగా నిక్షిప్తం చేశాం. 8 కోట్ల పేజీలకు పైబడిన సమాచారం సర్వే ద్వారా సేకరించాం.

## అన్నీ రేవంత్ చూస్తాడనుకోవద్దు

- రాహుల్‌కు ఇచ్చిన మాట ప్రకారం నా బాధ్యత పూర్తి చేశా
- ఇక జనంలోకి వెళ్లి చెప్పాల్సిన బాధ్యత మీదే
- కులసంఘాలతో మీటింగులు పెట్టండి
- కులగణన ఘనత గురించి చెప్పండి
- ఈ అవకాశాన్ని జారవిడిచుకుంటే చరిత్ర మిమ్మల్ని క్షమించదు.
- కేసీఆర్ సర్వే ప్రకారం బీసీలు 51 శాతం మాత్రమే
- కానీ మన కులగణన ప్రకారం 56.33 శాతం
- ఇక బీసీల లెక్క తగ్గిందో పెరిగిందో మీరే చెప్పండి
- ప్రజాభవన్‌లో బీసీ నేతల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య): కులగణన ఎక్స్‌రే లాంటిదని రాహుల్ గాంధీ గారు ఆనాడే చెప్పారు. అన్ని రంగాల్లో బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే కులగణన చేయాల్సిందేనని రాహుల్ గాంధీ గారు స్పష్టం చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కులగణన చేసి తీరుతామని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో మాట ఇచ్చారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణన నిర్వహించాం.

మన నాయకుడు ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇలాంటి సాహసం చేయలేదు. కానీ తెలంగాణలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం అందరి భాగస్వామ్యంతో కులగణన నిర్వహించాం. సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడకగా ఉందనే.. ఆనాటి ప్రభుత్వం లెక్కలను బయటపెట్టలేదు. అందుకే ఆ వివరాలను ఎన్నికల కోసం వాడుకున్నారు తప్ప..ప్రజల కోసం వినియోగించలేదు. కానీ మేం చిత్తశుద్ధితో కులగణనపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశాం.

చట్టపరంగా ఇబ్బందులు కలగకుండా ప్లానింగ్ డిపార్ట్ మెంట్ కు అప్పగించి కులగణను పకడ్బందీగా నిర్వహించాం. ఇంటింటికి ఎన్యుమరేటర్లను పంపి సమాచారాన్ని సేకరించాం. సేకరించిన సమాచారాన్ని తప్పులు దొర్లకుండా ఎన్యూమరేటర్ సమక్షంలో కంప్యూటరీకరించాం. తప్పులు జరిగాయని మాట్లాడుతున్న వారు ఏ బ్లాక్ లో ఎక్కడ తప్పు జరిగిందో చెప్పాలి. ప్రక్రియను తప్పుబట్టడం ద్వారా మొత్తం వ్యవస్థను కుప్పకూల్చేందుకు కుట్రలు చేస్తున్నారు ఇది బీసీ సోదరులు గమనించాలి. స్వతంత్ర భారత దేశంలో ఎవ్వరూ ఇప్పటివరకు కులగణన చేపట్టలేదు. ఒక్కసారి బీసీల లెక్క తెలిస్తే వాటా అడుగుతారనే దీనిపై కొందరు కుట్ర చేస్తున్నారు. ఎంతోకాలంగా ఉన్న డిమాండ్ ను మనం విజయవంతంగా ముందుకు తీసుకెళుతున్నాం. బీజేపీలో ఉన్న ఒకటి రెండు ఆధిపత్య సామాజిక వర్గాలకు, నష్టం జరుగుతుందనే వాళ్లు కులగణనపై కుట్రలు చేస్తున్నారు. దేశంలో కులగణన చేపట్టడం ఇష్టంలేకనే బీజేపీ కులగణనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.కేసీఆర్ సర్వే ప్రకారం బీసీలు 51 శాతం మాత్రమే కానీ మన కులగణన ప్రకారం 56.33 శాతం. ఇక బీసీల లెక్క తగ్గిందో పెరిగిందో మీరే చెప్పండి. గుజరాత్ లో ముస్లింలు ఓబీసీ కేటగిరీలో ప్రయోజనం పొందుతున్నారని తాను ఎప్పుడూ మీడియాలో చెప్పుకోలేదని మోదీ 2023 లో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కానీ బండి సంజయ్ రేవంత్ రెడ్డి బీసీలలో ముస్లింలను కలిపారని చెబుతున్నాడు. తప్పుడు మాటలు మాట్లాడటం కాదు.. ఏ బ్లాక్ లో ఏ ఇంట్లో తప్పు జరిగిందో నిరూపించాలని కెసిఆర్, బండి సంజయ్, కిషన్ రెడ్డికి సవాల్ విసురుతున్నా.

భవిష్యత్‌లో దేశంలో బీసీ రిజర్వేషన్ల గురించి చర్చించాలంటే తెలంగాణ గురించి, రేవంత్ రెడ్డి గురించి చర్చించుకునే పరిస్థితి ఉంటుంది. ఈ అవకాశాన్ని జారవిడిచుకుంటే చరిత్ర మిమ్మల్ని క్షమించదు. నేను రాజకీయ అజ్ఞానంతో మాట్లాడటంలేదు. మా నాయకుడి ఆదేశాలు పాటించే వ్యక్తిగా మాట్లాడుతున్న. నాయకుడి ఆదేశాలను పాటించడమే నా ధర్మం. ఈరోజు మనం చేసిన లెక్క నూటికి నూరు శాతం పక్కా. ఎవరు ఏం చెప్పినా నమ్మొద్దు. మోదీ రాజకీయంగా వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందనే ఈ ప్రక్రియను తప్పుబడుతున్నారు.బీసీల లెక్క తేలితే బీజేపీలో అధికారం చెలాయించే ఒకటి రెండు సామాజిక వర్గాలకు ఇబ్బంది అవుతుంది. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఇప్పటి వరకు వారి వివరాలు ఎందుకు నమోదు చేసుకోలే దు. 50శాతం ఉన్న ప్రజలు, అర శాతం ఉన్న వాళ్లను ప్రశ్నిస్తారని వాళ్లకు భయపట్టుకుంది. అందుకే బీసీల సర్వేకు వారు సహకరించడం లేదు.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉద్యోగాలు పోతాయనే దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీ అందరిపై ఉంది. పకడ్బందీ ప్రక్రియతో కులగణన చేశాం..దీన్ని కాపాడుకుని ప్రజల్లోకి తీసుకెళ్లండి.అన్నీ రేవంత్‌రెడ్డి చూసుకుంటాడులే అనుకోవద్దు. ప్రక్రియ పూర్తి చేయడంతో నా బాధ్యత పూర్తయింది. దీన్ని పట్టాలెక్కించి గమ్యం చేర్చే వరకు ముందుకు తీసుకెళ్లే బాధ్యత మీదే. బీజేపీకి నేను సవాల్ విసురుతున్నా. మీరు జనగణనలో కులగణన చేర్చండి. ఎవరి లెక్క తప్పో తేలుతుంది. జనగణనలో కులగణన చేర్చాలని ఈ సమావేశం వేదికగా తీర్మానం చేస్తున్నాం. సామాజిక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి మార్చి 10 లోగా తీర్మానాలు చేయండి. మీ ఐకమత్యాన్ని చాటండి. అప్పుడే మీకు రాజకీయంగా, విద్య ఉద్యోగాల పరంగా ప్రయోజనం ఉంటుంది. బలహీన వర్గాలకు కులగణన నివేదికనే బైబిల్, ఇదే భగవద్గీత, ఇదే ఖురాన్.

## నీ పాలన ఎట్లుందో నీ డ్రైవర్లను అడుగు



- నీ దగ్గర పనిచేసే ఉద్యోగులను అడుగు
- సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చురుక
- సీఎం రేవంత్ రెడ్డి చేసిన సవాలుపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య): ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాదు కానీ సవాల్ విసురుతున్నాడు సీఎం రేవంత్ రెడ్డి .ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తావో చెప్పు. ఇచ్చిన హామీల్లో కనీసం 20% అమలు చేసి సవాల్ చేస్తే దానికి అర్థం ఉంటుంది.నిరుద్యోగులకు ఉద్యోగాలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యి. విద్యార్థినులకు స్కూటీలు రైతు భరోసా కౌలు రైతులు రైతు కూలీలకు డబ్బులు ఇవ్వు. మీ సెక్రటరియేట్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల్ని మీ ఆఫీసులో పనిచేస్తున్న ఉద్యోగులని, మీ దగ్గర మీ ఆఫీస్ ల్లో పని చేస్తున్న డ్రైవర్లని కార్మికులను అడిగితే తెలుస్తది మీ పరిపాలన ఎట్లుందో.

వాళ్లే చెప్తారు మీ పరిపాలన ఎట్లుంది. మీ పరిపాలనపై చర్చకు రావాలా? ముందు మీ రాహుల్ గాంధీతో కలిసి ఇచ్చిన హామీలను అమలు చేయి అప్పుడు సవాల్ కు నేను రెడీ.

## ఎస్‌ఎల్‌బీసీ సొరంగం వద్ద కుప్పకూలిన పైకప్పు


- ఏడుగురు కార్మికులకు తీవ్రగాయాలు
- సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- మంత్రులు, అధికారులను వెళ్లాలని ఆదేశం
- ఇది రేవంత్ సర్కారు అసమర్థత అంటూ విపక్షాల విమర్శలు

దోమలపెంట,ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య): పునఃప్రారంభమైన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో అపశ్రుతి చోటుచేసుకున్నది. శనివారం ఉదయం ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం జరిగింది.

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా టన్నెల్ పైకప్పు 3 మీటర్ల మేర పడిపోయింది. దీంతో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని రక్షించిన తోటి కార్మికులు హుటాహుటిన జెన్‌కో హాస్పిటల్‌కు తరలించారు.ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఘటనా స్థలికి బయల్దేరారు.

సొరంగంలోని రింగ్‌లు కిందపడటంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. దీంతో అందులో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మార్నింగ్ షిఫ్ట్‌లో 40 మంది కార్మికులు కార్మికులు పనిలోకి వెళ్లారు. ప్రమాదం అనంతరం సొరంగం నుంచి ఒక్కొక్కరిగా బయటకు వస్తున్నారు.

ఘటనా స్థలం వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఐదేండ్ల విరామం తర్వాత ఈ నెల 18న సొరంగం తవ్వకం పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. టన్నెల్ బోరింగ్ మిషన్‌తో సొరంగం తవ్వకం చేపట్టగా సాంకేతిక సమస్యలు, వరద సమస్యలతో పనులు ఆగుతూ సాగుతున్నాయి. కాగా, మొత్తం ఇన్ లెట్, అవుట్ లెట్ సొరంగాలు కలిపి 44 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా.. 9.559 కిలోమీటర్ల తవ్వకం పనులు పెండింగ్‌లో ఉన్నాయి.



### ఉత్తమ్ మాటలు హాస్యాస్పదం: కేటీఆర్

ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ ప్రమాద ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. నాలుగు రోజులు క్రితమే మొదలయిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో జరిగిన ప్రమాదాన్ని దాచిపెట్టడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు వారి ఆలోచనలకు అద్దం పడుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రమాదం పొద్దున్న 8:30 గంటలకు జరిగితే మధ్యాహ్నం వరకు ప్రభుత్వంలో చలనం లేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఇప్పటి వరకు ఎంతమంది కార్మికులు చిక్కుకున్నారో కూడా తెలియని స్థితిలో యంత్రాంగం ఉందని కేటీఆర్ తెలిపారు.సీపేజ్ వచ్చింది, అందుకే కూలింది అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. సీపేజ్ వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎందుకు పాటిం చాలేదు? సుంకిశాల ప్రమాదంలా దాచిపెట్టే ప్రయత్నం చెయ్యకుండా.. ఇప్పటికైనా ఎంతమంది కార్మికులు లోపల ఇరుక్కున్నారు, వారిని రక్షించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నారో వెంటనే చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



## పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం

- దేశంలో తెలంగాణ పోలీస్‌కు మంచి పేరు ఉంది
- రాష్ట్రం నగర రాజ్యముగ అభివృద్ధి చెందుతుంది.. ఆ మేరకు భద్రత పెరగాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య): రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి, ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోం శాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పలు అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు.తెలంగాణ రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతుంది, నగర రాజ్యముగ రాష్ట్రం స్థిరపడుతుంది అని వివరించారు.

హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాలుగవ నగరం ఫ్యూచర్ సిటీ సైతం సిద్ధం అవుతుంది, రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ కు, రాష్ట్రానికి వలసలు పెరుగుతున్నాయని ఈ మేరకు భద్రత విషయంలో హోం శాఖ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామని పోలీసు ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది, ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు అందుకు ఉన్నతాధికారులు, సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నివాసానికి క్వార్టర్స్ నిర్మించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి అవకాశం ఉందో వెంటనే ప్రతిపాదనలు పంపించాలని డిప్యూటీ సీఎం పోలీస్ ఉన్నతాధికారులను కోరారు.

సి ఎస్ ఆర్ నిధులు సమీకరించేందుకు అవకాశం ఉన్న ప్రతి చోట అధికారులు ప్రయత్నం చేయాలని, పోలీస్ శాఖ బలోపేతానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గత ఏడాది కాలంగా పోలీస్ శాఖలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీల వివరాలు పైన సమీక్షించారు. గ్రేహౌండ్స్, నార్కోటిక్స్, ఇంటలిజెన్స్, ఫైర్, ఎక్స్ సర్వీస్ మెన్ మొత్తం ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు వారి బడ్జెట్ అవసరాల పై సమావేశంలో నివేదిక సమర్పించారు.

డిజిపి జితేంద్ర మొత్తం శాఖ పరంగా రానున్నయ్యేడానికి అవసరమైన బడ్జెట్ పై నివేదిక సమర్పించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, డీ జీఅభిలాష్ బిస్త్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ సిటీ కమిషనర్ సివి ఆనంద్, రాచకొండ సి పి సుధీర్ బాబు, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

## చేతకాక చేతులెత్తేస్తారా?

- రైతులను బోర్లు వేసుకోవద్దన్న ఉచిత సలహా దారుణం
- రేవంత్ అసమర్థ పాలనకు కోదండ వ్యాఖ్యలే నిదర్శనం
- కోదండరెడ్డి వ్యాఖ్యలపై 'ఎక్స్' వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



హైదరాబాద్,ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య): కోదండరెడ్డి గారు..ఇది కాలం తెచ్చిన కరువు కాదు. ముందుచూపు లేని ముఖ్యమంత్రి. చేతకానితనం వల్ల వచ్చిన కరువు. అసమర్థ కాంగ్రెస్ సర్కారు తెచ్చిన కరువు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును ఏడాదికాలంగా ఎండబెట్టి, రిజర్వాయర్లు పండబెట్టడం వల్లే రాష్ట్రంలో భూగర్భజలాలు అడుగంటిపోయాయన్నది వాస్తవం. పదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువులు, కుంటలు నిండుకుండలను తలపించేలా నిర్వహణ చేయడం వల్లే తెలంగాణ వ్యాప్తంగా ఏనాడూ భూగర్భజలాలు పడిపోలేదు. కానీ కాంగ్రెస్ సర్కారు చేతకానితనం వల్ల, ఏడాది కాలంలోనే భూగర్భజలాలు పాతాళానికి పడిపోయి సమైక్యరాష్ట్రం నాటి దుస్థితి నెలకొంది.

రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ గా ఉంటూ ఉన్న వాస్తవాలు చెప్పాల్సింది పోయి.. వాటిని కప్పిపుచ్చి ఫిబ్రవరిలోనే ఎండలు ముదరడం వల్ల భూగర్భజలాలు పడిపోయాయనడం దారుణం. కళ్లముందు ఎండిపోతున్న పంటలను కాపాడుకోలేక రైతులు విలవిలలాడుతుంటే.. బోర్లు వేసి ఆర్థికంగా నష్టపోవద్దని ఉచిత సలహా ఇచ్చి చేతులు దులుపుకోవడం మరో విడ్డూరం. అసలు ఈ దుస్థితి ఎందుకు వచ్చిందో, దీని నుంచి గట్టేందుకు ఏం చేయాలో ఆలోచించకుండా. పూర్తిగా చేతులెత్తేయడం అన్నదాతలను వంచించడమే. ఎండుతున్న పంటలను కాపాడాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను మరిచి, మా వల్ల కాదని కాదు.. మీరే కాపాడుకోండని జారుకోవడం క్షమించరాని నేరం. మీ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు కరువు కాటకాలు రావడం సహజం అన్నట్టుగా మాట్లాడి, కాంగ్రెస్ సృష్టించిన ఈ సాగునీటి సంక్షోభం నుంచి తప్పించుకోలేరు. ఇప్పటికే వ్యవసాయరంగం గురించి కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల, రాష్ట్రంలో 430 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# రోడ్డు ఇరువైపులా ఎలాంటి వ్యాపారాలు చేయకూడదు

**రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ**

**ప్రమాదాలకు నిలయంగా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు**

గండిపేట్ (వార్త వేదిక సూర్య): రోడ్లకు ఇరువైపులా ఎలాంటి వ్యాపారాలు చేయకూడదని ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ అన్నారు. శనివారం జేబీఐటీ చౌరస్తా నుంచి హిమాయత్‌నగర్ చౌరస్తా వరకు రోడ్డు ఇరువైపులా ఉన్న




వ్యాపారం చేసే వారికి సిబ్బందితో కలిసి వారు సందర్శించి అవగామన కల్పించారు. రోడ్డు ఇరువైపులా వ్యాపారాలు చేస్తుండడంతో రోడ్డుపైననే బండ్లు ఆపి ప్రమాదాలకు గురవుతున్నారని సూచించారు. ప్రభుత్వ పరంగా రోడ్డు ఇరువైపులా ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారాలు చేస్తే ఇక నుంచి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సీఐ రాజేందర్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కమీషనర్ సమీక్షా సమావేశం

గండిపేట్(వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కిస్మత్‌పూర్‌లోని కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో శనివారం సమీక్షా సమావేవాన్ని నిర్వహించారు. వివిధ వార్డులలో పారిశుధ్య పనుల నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, ఎల్ఆర్ఎస్ సర్వే, అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, స్వచ్ఛ సర్వేక్షణ్ 2025లో భాగంగా సిటిజన్ ఫీడ్




బ్యాక్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, అన్-అస్సెస్ట్, అండర్ అస్సెస్ట్, నూతన సంఘాల ఏర్పాటు, ఇందిరా మహిళా శక్తి స్కీమ్, వివిధ టార్గెట్స్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి ఆయన పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సమావేశంలో మేనేజర్ ఈ. మంజులత, ఆర్వో కె.శివకుమార్, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, రిసోర్స్ పర్సన్స్(ఆర్‌పీలు), శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి

గండిపేట్(వార్త వేదిక సూర్య): అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో శనివారం ఆయన



పర్యటించారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు తెలుసుకోని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రవికాంత్‌రెడ్డి, చిలుకూరి బీరప్ప, రాజేష్, చిత్రపురి కాలనీ రాజా, శ్రీనివాస్, కేశవరెడ్డి, మహేష్, సురేష్, చిత్రపురి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# పాలకుర్తి చౌరస్తాలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి,(వార్త వేదిక సూర్య): పాలకుర్తి మండల కేంద్రం లోని రాజీవ్ చౌరస్తాలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు స్థానికులు, వాహనదారులు, మరియు వ్యాపారస్తులు చెప్పడంతో, ఈ సమస్యపై తీవ్ర స్పందన వ్యక్తం చేసిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి , ప్రత్యేక దృష్టిని ఈ ప్రాంతంపై సారించారు..

వారు ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బ్రిడ్జెస్) శాఖ అధికారులతో సాంఘిక సహకారంతో మాట్లాడి, రాజీవ్ చౌరస్తాలో రింబుల్ స్ట్రిప్స్ (సడలించే ప్యాడ్స్) ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రింబుల్ స్ట్రిప్స్ చౌరస్తాలో వాహనాలు వేగంగా రాకపోవడానికి, దారి మరచిపోకుండా, ప్రమాదాలను నివారించడంలో అనేక ప్రయోజనాలు కలిగిస్తాయని వారు భావించారు..

ఈ నిర్ణయం ద్వారా స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభించింది ప్రత్యేకంగా వాహనదారులు మరియు చౌరస్తాలో ఉన్న షాపు యజమానులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ చర్య వల్ల, వారు తమ వ్యాపారాలు, ప్రజల భద్రత పట్ల మరింత అవగాహన పెంచుకుంటారని భావిస్తున్నారు. ఈ విధంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో తీసుకున్న చర్యలు, చౌరస్తాలోని రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు, ప్రజల ప్రాణాలు కాపాడ డానికి దోహదపడుతుందని అన్నారు.

# విద్యా ప్రమాణాలు పాటించని ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన బీసీ ఉద్యమ నేత లింగంగౌడ్**

సికింద్రాబాద్ ఫిబ్రవరి 22(వార్త వేదిక సూర్య): ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి సంవత్సరం విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని వాటిని మెరుగుపరచడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ నేతృత్వంలో నూతన వీసీ కిషన్ కుమార్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా ఇంజనీరింగ్ కళాశాలలు పనిచేస్తున్నాయని అన్నారు.



కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ప్రొఫెసర్లు అందుబాటులో ఉండడం లేదని,ల్యాబ్ లో పరికరాలు కూడా నాసిరకమైనవి ఉంటున్నాయని, అరకొర వసతులతో నడిపిస్తున్న ఇంజనీరింగ్ కళాశాల బండారం బయటపడా లంటే ఉన్నత విద్యా శాఖ విజిలెన్స్ ఆకస్మిక తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. లక్షలకు లక్షల రూపాయల ఫీజులు తీసుకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాడమాడితే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా జాజుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ బండి నరేష్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రవికిరణ్, మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

# బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యమ నేత,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్**

నలగొండ టౌన్, ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య): ఈనెల 27 తారీకున జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మొదటి,రెండవ ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర బిసి ఉద్యమ నేత,మాజీ డీసీఎంస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ అన్నారు. శనివారం నల్లగొండలోని యాదవ భవన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్,ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ బీసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీల ఉపాధ్యాయులందరూ సమాజంలో మార్పును కోరే దిశలో ఉన్న,మీరు రాబోయే తరాల బీసీ సమాజానికి మార్గదర్శులు కావాలని కోరారు. 75 సంవత్సరాలుగా బీసీలు ఏ విధంగా నష్టపోయారో అందరికి తెలుసునని, ఇప్పుడున్న తరుణంలో ప్రతి ఒక్క పార్టీ కూడా బీసీల ఉద్యమాలతో నడుస్తున్నదని, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీలలో 26 వేలు ఓట్లలో20 వేల పైగా బీసీ ఉపాధ్యాయ ఓట్లు ఉన్నాయని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ మేధావులైన మీరు, భావితరాలను తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉన్నదని,మీ మొదటి,రెండవ ప్రాధాన్యత ను ఇచ్చి మన బీసీ అభ్యర్థులకు గెలిపించే బాధ్యత మీదేనని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం బీసీలలో చైతన్యంను గ్రహించి,మళ్లీ రీ సర్వేను చేపట్టారని,బీసీల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నన్నారు. ప్రస్తుత తరుణంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీసీ వాదం వినిపిస్తుందని,బీసీలందరూ ఏకమైయ్యారని అన్ని రాజకీయ



పార్టీలు గ్రహించాయన్నారు.ఉపాధ్యాయులు మా ఓట్లు మేము వేసుకుంటామనే ఐక్యత తీసుకొస్తున్నారని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలన్నారు.

ఈ మూడు ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులు గెలిస్తే బీసీలకు రాజ్యాధికారం చేపట్టే శక్తి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు యాదవ్,యాదవ విద్య వంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు,బి సి యువజన అధ్యక్షులు మునస ప్రసన్న కుమార్, యాదవ విద్య వంతుల జిల్లా ఉపాధ్యక్షులు అల్లి సతీష్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్, కేశబోయిన మల్లయ్య యాదవ్, వల్లాల సైదులు, జానపాటి శంకర్, మొదాల శ్రీనివాస్ యాదవ్, సుంకరబోయిన శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డంపు యార్డ్ పనులు ఆపకపోతే ప్రాణాలైనా అర్పిస్తాం..

**- జెఏసి నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

సంగారెడ్డి, ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామం ప్యారా నగర్ డంపు యార్డ్ కు వ్యతిరేకంగా నిరసనలు 17వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నిన్న కలెక్టర్ వద్ద నిరసన తెలిజేసినా అయినా మమ్మల్ని పట్టించుకోవడం లేదని,మా ప్రాంత ప్రజలు ఏ పాపం చేశామని,చాలా రోజుల నుంచి అనేక విభిన్న రకాల బర్లతో, గోర్ల, ఆటోలు , బైకులు, మహిళా సంఘాల ర్యాలీలతో నిరసన తెలుపుతున్నామని అన్నారు. బాధిత ప్రజలు ప్రతిరోజు నిరాహార దీక్షలో పాల్గొన్నారు, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లేనిపక్షంలో అన్ని గ్రామాల జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో కార్యాచరణ జటిలం చేస్తామని, అవసరమైతే



ప్రాణాలకైనా తెగిస్తామని ఆయన హెచ్చరించారు. నర్సాపూర్ లో కూడా జేఏసీ ఏర్పడిందని, త్వరలోనే అన్ని సంఘాల నాయకులతో ముందుకు వెళ్తామని అన్నారు. ఇప్పటికైనా మా ప్రాంత పర్యావరణాన్ని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. డంపు యార్డు కు వ్యతిరేకంగా విద్యార్థులు రైతులు యువజన సంఘాలు జేఏసీలు ఐక్యంగా పోరాడుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌ను సందర్శించిన బీహార్ రూరల్ లైవ్లీహుడ్ సంస్థ బృందం

గండిపేట్(వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌ను బీహార్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ బృందం శనివారం సందర్శించింది. సంస్థ స్వయం సహాయక సంఘాల విధివిధానాలు తెలుసుకోని అవగాహన కల్పించేందుకు బీహార్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ సంస్థ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ స్రంజయ్ మిశ్రా బందంతో కలిసి సందర్శించారు. రంగారెడ్డి జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.మల్లీశ్వరి పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా మహిళా సంఘాల విధివిధానాలు సందర్శకులకు వివరించారు. తదనంతరం మెప్మా, బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయం ఉపాధిలో భాగడంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో ఇంట్లో తయారు చేసిన వివిధ తినుబండారాలు, హాండ్ మేడ్ వస్తువులు పరికరాలు, వాటి నిర్మాణ ప్రక్రియను బీహార్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ సంస్థ బృందం కమీషనర్ బి.శరత్‌చంద్రతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నూతన సంఘాల ఏర్పాటు, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళా సాధికారిత, స్వయం ఉపాధితో ఆర్థిక బలోపేతం వంటి విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మిషన్ కోఆర్డినేటర్లు ప్రసన్న, పద్మ, రేష్మి, టిఎంసీఎస్ శ్రీలత, ఏడిఎంసీలు ఉమేష్, అశోక్, ఆర్‌పీలు, స్వయం సహాయ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో మహిళా సమ్మేళనం

గండిపేట్(వార్త వేదిక సూర్య): మహిళలు అన్ని రంగాల్లో పాలుపంచుకోవాలని ఏవివోపిఏ రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్ అన్నారు. మణికొండలో శనివారం ఏవివోపిఏ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రవంతి ఆధ్వర్యంలో మహిళా సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అత్యిథులుగా ఏవివోపిఏ రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్,



మహిళా అధ్యక్షురాలు శిల్ప, జనరల్ సెక్రటరీ కట్ట రవికుమార్, జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ హింధూ ధర్మం మహిళల పాత్ర కుటుంబ పోషణలో గానీ సమాజాభివృద్ధిలో గానీ వారు చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. సమాజంలో జరుగుతున్న కొన్ని చెడు సంఘటనలకు మూల కారణమైనటువంటి జీవన విధానాన్ని ఈ విధంగా మార్చుకోవాలని అనేవి విధంగా సలహాలు, సూచనలు అందించడం జరిగిందన్నారు. బొడ్డు శ్రీధర్ మాట్లాడుతూ మణికొంలో రాబోయే రోజుల్లో వాసవి అమ్మవారి గుడి నిర్మాణంలో మహిళలు పోషించబోయేటువంటి పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు గోకరి సురేష్‌గౌడ్

గండిపేట్(వార్త వేదిక సూర్య): అభివృద్ధి పనులు ప్రజలకు నాలుగు కాలాల పాటు అందుబాటులో ఉండేలా నిర్వహించాలని 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోకరి సురేష్‌గౌడ్



అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ ఓంనగర్ కాలనీ నుంచి సాయి ద్వారకమై కాలనీ మీదుగా దాత్రి కాలనీ వరకు జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కాంట్రాక్టర్‌కు, అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.

# ఉప్పర్‌పల్లి అయ్యప్పస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

గండిపేట్(వార్త వేదిక సూర్య): అయ్యప్ప స్వామి నామస్మరణతో ఉప్పర్‌పల్లి ప్రాంతం మారుమోగింది. శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంగా అంగరంగ వైభవంగా



కొనసాగుతున్నాయి. గతమూడు రోజుల పాటు జరిగిన ఈ మహోత్సవాల్లో చివరి రోజు శనివారం విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్ట, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ నిర్వహకులు భారీ ఏర్పాటు చేశారు. చుట్టు పక్కల ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183


### వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యా ఎమ్మెల్సీ అభ్యర్థి జంగిటి కైలాసంను

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి)**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి జంగిటి కైలాసం**

సికింద్రాబాద్ ఫిబ్రవరి 22(వార్త వేదిక సూర్య): సూర్యాపేట: వరంగల్, ఖమ్మం, నల్లగొండ, నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ ఉద్యమకారులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జంగిటి కైలాసంను ప్రభుత్వ మరియు ప్రయివేట్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్సిల్ స్కూల్, కేజీబీవీ, కాంట్రాక్టు మరియు ప్రైవేట్ ఉపాధ్యాయులు, బ్యాలెట్ పేపర్ లోని సీరియల్ నెంబర్ 11లో



మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి జంగిటి కైలాసం

కోరారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా టి యుటిఎఫ్ ను ఏర్పాటు చేశామని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా గతంలో గెలిచిన వారు ప్రభుత్వంతో కలిసిపోయి ఉపాధ్యాయుల పిఆర్సీ, డిఏ, బకాయిలను మంజూరు చేయించడంలో విఫలమయ్యారని తెలిపారు. తనను గెలిపిస్తే ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలను శాసన మండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అంకిత భావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయ అధ్యాపక మిత్రులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ కాలేజీ క్రీడలు, సాహితీ, సాంస్కృతిక పోటీలు ప్రారంభం





గండిపేట్(వార్త వేదిక సూర్య): పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయ స్థాయి మూడవ ఇంటర్ కాలేజి క్రీడా సాహితి, సంస్కృతిక పోటీలను శనివారం రాజేంద్రనగర్ డీసీపీ సిహెచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా పోటీలు కూడా వ్యాయామంతో సమానమని తెలిపారు. పోటీతత్వం ఉన్నప్పుడే మన%శీ% నిర్దేశించుకున్న లక్ష్యాలని, ఉత్తమ ఫలితాలని అందుకోగలుగుతామని, అనుకున్న లక్ష్యం అందుకోలేకపోయినా నీరుగారకుండా మరింత దృఢ సంకల్పతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరికి గెలుపు ఉండదని అసలు క్రీడల్లో పాల్గొనడమే మొదటి విజయం అని తెలియజేశారు. విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు, బోధన, బోధనేతర సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ క్రీడలతో వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని, క్రమశిక్షణ, టీం వర్క్ మానసిక ఆరోగ్యం పెంపొందించడంలో క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. డీనో ఫ్యాకల్టీస్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు, సిబ్బందికి చదువుతో పాటు శారీరక దృఢత్వం కూడా ఎంతో ముఖ్యమని అందుకోసం తమకు నచ్చిన క్రీడల్లో పాల్గొని విజయం కోసం కాకుండా క్రీడా స్ఫూర్తిని ఆస్వాదించాలని కోరారు. డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఫిట్నెస్ కు క్రీడలు ఎంతో దోహదపడతాయని క్రీడల వలన డోపమైన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అయి శారీరక, మానసిక ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని కలగజేస్తుందని తెలిపారు. ఈ క్రీడల్లో పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్, మామునూరు, కోరుట్ల, కామారెడ్డి, పెబ్బేరు కళాశాలల నుండి 250 విద్యార్థినీ విద్యార్థులు, 100 బోధన సిబ్బంది 75 బోధినేతర సిబ్బంది పాల్గొననున్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్ ఈవెంట్స్ తో పాటు సాహితీ, సాంస్కృతిక పోటీలు 25 వ తేదీ వరకు జరగనున్నాయని పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి తెలియజేశారు.

### ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే

# ప్రజాభిప్రాయ సేకరణలు నిర్వహిస్తున్నాం..

**- మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

గండిపేట్(వార్త వేదిక సూర్య): ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. బీఆర్ఎస్ సీనియర్‌నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, బొడ్డు శ్రీధర్‌ల ఆధ్వర్యంలో బిఎం శ్రేయస్ అపార్ట్‌మెంట్, మణికొండ స్టీల్స్, పైపులైన్ ప్రాంతం, రత్నదీప్ సూపర్ మార్కెట్, గ్రీన్ లివింగ్ పరసర ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగడంగా వీధి దీపాలు మొత్తంగా వెలగడం లేదని, మంచి నీరు సరఫరా సరిగ్గా రావడం లేదని, వీధి కుక్కల బెడదతో పిల్లలు,





పెద్దలు భయభ్రాంతులకు గురవుతున్నారని, పైపులైన్ రోడ్డు నుంచి కాలనీలోకి వెళ్లే దారి మలుపులో చెత్త చెదారం వేయడం వల్ల కుప్పి తొట్టిగా మారి దుర్గంధంతో పాటు రాకపోకలకు ఇబ్బంది ఉంటుందన్నారు. అదే చోట జలచరాలైన చేపల అమ్మకాల వలన దుర్గంధంతో పాటు చిన్నా పెద్ద వాహనాలు ఆగిపోవడం వల్ల విద్యార్థులను తీసుకెళ్లే బస్‌లలో విద్యార్థులు సక్రమంగా బస్ ఎక్కలేక అవస్థలకు గురవుతున్నారన్నారు. పాఠశాల విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు వేస్తే బాగుంటుందన్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, మాల్యాద్రినాయుడు, యాలాల కిరణ్, సుమనళిని, శ్రీనివాస్‌చారి, బిఎం శ్రేయస్ హెూమ్స్ అధ్యక్షులు వంశీతో పాటు స్థానికులు నాగేశ్వర్‌రావు, సురేష్, స్వామి, మహేష్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ లింగేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొన్న జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్

పెద్ద శంకరంపేట (వార్త వేదిక సూర్య) ఫిబ్రవరి 22): పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆత్మ లింగేశ్వర స్వామి శివాలయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో శనివారం జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు.. శనివారం ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా దేవత పూజలు.. మూల మంత్ర హవనం.. రుద్ర హెూమం.. ధాన్య అభిషేకం.. పుష్పాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అధిక సంఖ్యలో గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. గొట్టిముక్కుల గ్రామ పెద్దలు ఆలయ కమిటీ బాధ్యులు దత్తు సూర్యప్రకాష్ హనుమంతు సంగయ్య కిషన్ గంగారాం . కృష్ణమూర్తి.. బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ శ్రావణ్ కుమార్ బొగుడాల కృష్ణ అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్, నిజామాబాద్ ఆదిలాబాద్,మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ బిడ్డ ప్రసన్న హరికృష్ణను గెలిపించాలి : లింగంగౌడ్

సికింద్రాబాద్ ఫిబ్రవరి 22(వార్త వేదిక సూర్య): ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలే రేపటి భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలను శాసించనున్నాయని ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను బీసీలంత ఏకమై గెలిపిస్తే రెడ్ల రాజకీయాలను అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల పేరుతో టికెట్లు ఇచ్చి 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు టికెట్లు ఇవ్వకుండా మోసం చేశాయని అన్నారు.అందుకే ఈ ఎన్నికలలో రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల ఓటు బీసీలకే వేసి రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని విద్యార్థి,ఉద్యోగ,నిరుద్యోగ ఉపాధ్యాయులకు జాజుల





విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసిన ప్రసన్న హరికృష్ణను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని,ఐక్యతను చూపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు ప్రసన్న హరికృష్ణ గెలుపు బీసీ రాజకీయాలకు పెద్ద మలుపు అని వారు గెలవడం బీసీ సమాజం గెలవడం గా భావించాలని, బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థిని గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని ఆయన బీసీలకు విజ్ఞప్తి చేశారు.




## సర్కిల్ కార్యాలయంలో ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం కార్యక్రమం ప్రారంభం

గండిపేట్(వార్త వేదిక సూర్య): ఆస్తిపన్ను చెల్లింపులో యజమానులకు ఉన్న సందేహాలు, తప్పులను నివృత్తి చేసుకునేందుకు ప్రత్యేక కార్యక్ర మాలను చేపడుతున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో అధికా రులతో కలిసి ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలకు ఆస్తిపన్నుపై ఎలాంటి ఇబ్బందులు ఉన్న సర్కిల్ కార్యాలయంలోని కేంద్రానికి వచ్చి పరిష్కరించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మల్కాజిగిరి జిల్లా పరిషత్ బాలికాల ఉన్నత పాఠశాలలో ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్

సికింద్రాబాద్ ఫిబ్రవరి 22(వార్త వేదిక సూర్య): మల్కాజిగిరి జిల్లా పరిషత్ బాలికాల ఉన్నత పాఠశాలలోని కాంప్లెక్స్ హెచ్ఎం సరస్వతి అధ్యక్షతన ఓఆర్ఎఫ్, సబ్జెక్ట్ క్విజ్, బెస్ట్ టిఎల్ఎం ఫ్రమ్ టీచర్స్, పేట్రియటిక్ సాంగ్, డ్యాన్స్, స్టోరీ రైటింగ్, వన్



మినిట్ స్పీచ్, ఎస్ఎ రైటింగ్ కాంపిటీషన్, స్పెల్ బి, డ్రాయింగ్ ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్ నిర్వహించారు.అనంతరం గెలిచిన విద్యార్థినీ విద్యార్థులకు గోల్డ్ & సిల్వర్ మెడల్స్ బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆమె శనివారం మీడియాతో మాట్లాడుతూ... విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు అదేవిధంగా చదువుతోపాటు అన్ని రంగాల్లో ఉండాలని పేర్కొన్నారు ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని, ఆటలు మనిషి యొక్క వ్యక్తిత్వాన్ని తీర్చుదిద్దుతాయని, గెలుపు స్ఫూర్తిని నింపేతే ఓటమి ని తట్టుకునే ముందుకు వెళ్లే మనో ధైర్యాన్ని కూడా క్రీడలు నేర్పుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా డిఆర్ పి చైతన్య, ఆర్ పి సయ్యద్ రూహీ, నారోజు మాధవి స్థానిక ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలను

## విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్**

పెద్ద శంకరంపేట్,(వార్త వేదిక సూర్య): పెద్ద శంకరంపేట్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని




భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.. అనంతరం బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.. దేశం మొత్తం భారతీయ జనతా పార్టీ వైపు చూస్తుందని.. ఇటీవల ఢిల్లీలో మహారాష్ట్రలో భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు.. బిజెపితోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ.. మాజీ సర్పంచ్ సుధాకర్.. మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్.. బొగుడాల కృష్ణ. రాజమళ్ళ సాయిలు.. ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం డోర్ టూ డోర్ చెత్తను సేకరించాలి

గండిపేట్ (వార్త వేదిక సూర్య): ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని బండ్లగూడ జాగీరు మున్సిపల్



కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర ఆటో రిక్షా కార్మికులకు వివరించారు. శనివారం 8వ డివిజన్‌లోని సిరి ఎంక్లివ్, 9వ డివిజన్‌లోని భారత్‌నగర్ కాలనీ, 10వ డివిజన్‌లోని హెచ్‌ఎంబిఎస్ కాలనీలలో చెత్త సేకరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద శాతం డోర్ టూ డోర్ చెత్త సేకరణ జరగాలని సూచించారు ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు యాదగిరి, జగన్‌మోహన్‌రావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భర్త ఇంటి ముందు భార్య ధర్నా

గండిపేట్(వార్త వేదిక సూర్య): భర్త వేధింపులు భరించలేని ఓ ఇల్లాలు ఇంటి ముందు ధర్నా చేపట్టింది. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మీగూడలో ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం లక్ష్మిగూడ ప్రాంతానికి చెందిన శివ, లహరి భార్యభర్తలు. వీరికి గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత కొంత కాలంగా లహరిని శారీరకంగా, మానసికంగా శివ వేధిస్తున్నాడని భార్య ఆరు నెలల క్రితం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి నుంచి భర్త, అత్త కక్ష పెంచుకోని లహరిని మరింత వేధించడం ప్రారంభించి ఇంట్లో నుంచి బయటకు పంపించేశారు. అప్పటి నుంచి అమ్మగారి ఇంట్లో ఉన్న లహరి శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి లక్ష్మిగూడలోని భర్త శివ ఇంటి ముందు ధర్నాకు బైటాయించింది. తనకు న్యాయం చేసేంత వరకు ధర్నా కొనసాగిస్తానని వెల్లడించింది. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









# అంగరంగ వైభవంగా "యాదగిరుని" మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం

**భువనగిరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22(వార్త వేదిక):** శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి సువర్ణ దివ్య విమాన రాజగోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో భాగంగా శనివారం నాడు తిరువిధి సేవ చతుస్థానార్చన, విమాన అధిష్టాన, పరివార విశేష హెూమం, నివేదన, నీరాజన మంత్ర పుష్పం, శాత్తుమరై, తీర్థ ప్రసాద కార్యక్రమాలు 31వ మఠం మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారిప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, వేదపండితులు, పారాయణీకులు, అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, కార్యనిర్వహణాధికారి ఎ.భాస్కర రావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది భక్తులు దర్శించుకున్నారు.

### ఏకాశీతి కలశ స్నపనము ప్రత్యేకత

శ్రీ స్వామి వారి సువర్ణ దివ్య విమాన గోపుర మహాకుంభాభిషేక మహోత్సవములలో భాగంగా ఏకాశీతి (81) కలశములను స్థాపన చేసి వాటిలో సమస్త దేవతలను వారి ఆహ్వాన స్వరూప స్వభావములు కలిగిన తత్త్వములను ఆహ్వానించి, నదీజలములు, ధాన్యోదకములు, చిరుధాన్యములు, సుగంధ, పరిమళ ద్రవ్యములు నింపి ఆయా మంత్రములతో ఆరాధన గావించి, కలశముల యందు దర్భకూర్చలను ఉంచి విష్ణు, మధుసూదన, త్రివిక్రమ, వామన, శ్రీధర మంత్రములతో ఆవాహన గావించి ఆ శుద్దోదక జలములను మహాభిషేక చేశారు.

### సాయంకాల కార్యక్రమములు

శనివారం సాయంత్రం శ్రీ స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము శ్రీ స్వామి వారి సువర్ణ దివ్య విమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములలో భాగంగా సాయంత్రం గం.6-00లకు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ, ద్వారాది కుంభార్చన, బింబ, కుంభ, మండల, అగ్ని ఆరాధనలు, జీవన్యాస, తత్వన్యాస, కళాన్యాస, ప్రాణ ప్రతిష్ఠ హెూములు, శయ్యాధివాసము, ఫల పుష్పాధివాసము, నిత్య పూర్ణాహుతి, నివేదన, తీర్థ ప్రసాదగోష్ఠి, తిరువీధి సేవ, ఆలయములోకి వేంచేయుట వేడుకలు 31వ మఠం మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారిప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, వేదపండితులు, పారాయణీకులు, అత్యంత వైభవముగా నిర్వహించెదరు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, భక్తులు దర్శిచుకున్నారు.

### శయ్యాధివాసము ప్రత్యేకత

కుంభాభిషేక ఉత్సవములలో నిర్వహింపబడు అధివాస వేడుకలన్నింటిలో ఆయా మూర్తులకు తేజస్సును, శక్తిని కలిగింప జేస్తూ విశ్వరక్షణార్థం ఉపయోగపడునట్లుగా ప్రార్థించి వాటిని మంత్రపూర్వకముగా ప్రతిష్ఠితము గావించెదరు చల్లదనము, వెచ్చదనము, సౌగంధ్యము, సౌకుమార్యము, వైశాల్యం ఈ ఐదు లక్షణములు కలది శయ్య. ఈ ఐదు లక్షణములే పరమాత్మ అనంత కళ్యాణ గుణములకు సంకేతములుగా, అర్ధ పంచక జ్ఞాన తత్త్వములుగా పేర్కొనబడుచున్నవి. ఆయా మూర్తులను సర్వ లక్షణ లక్షితమైన శయ్యపై వేంచేపు చేసి తెల్లని వస్త్రమును, దర్పణములను, పరిమళ ద్రవ్యములను ఉంచి, పురాణ, చతుర్వేద మంత్ర పఠనములతో, సహస్రనామ జప పూజాదులు నిర్వహిస్తూ ఈ శయ్యాధివాస వేడుక నిర్వహించుట ఎంతో ప్రశస్థమై యున్నది.

### ఫల, పుష్పాధివాసము ప్రత్యేకత

కుంభాభిషేక ఉత్సవములలో భాగంగా శ్రీ సుదర్శనచక్ర భగవానుని మరియు పరివార బంగారు స్వరూపములను సుమధుర ఫలములతో, సుగంధ పుష్పములతో అలంకరించి అనేక విధములైన ఉపచారములను, ఆరాధనలను గావించుచూ ఫల పుష్పాధివాస కైంకర్యమును నిర్వహించెదరు. కర్మ పరిపక్వత సంకేతమే ఫలమని, మనోవికాసమే పుష్పమని, ఈ తత్త్వము గ్రహించిన లౌకిక కర్మ విమోచనము తొలగి భగవంతుని యందు మనస్సు లగ్నమై మనోవికాసమును పొందునని వేదాంతార్థము పేర్కొనబడుచున్నది.








# ఘనంగా సరస్వతి విద్యాలయం వార్షికోత్సవం

**ఆత్మకూర్(ఎం) ఫిబ్రవరి 23 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో ని సరస్వతి విద్యాలయం ఇ/మీ పాఠశాలలో ఈరోజు వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సాంస్కృతిక కార్యమాలతో అలరించారు. ముఖ్య అతిథిగా గా పోరెడ్డి రంగయ్య , మండల విద్యాధికారి కొత్త మహాదేవ రెడ్డి సీపీస్ హెడ్మాస్టర్ రాం దయాకర్ రెడ్డి పాల్గొని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్,కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద,యాసలక్ష్మారెడ్డి,బిసు చందర్ గౌడ్, జన్నాయికోడే నగేష్, యాస కవిత ,బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి ,పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బూడిద శేఖర్ గౌడ్,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విష్ణు, యాసిన్,సుధాకర్,సంతోష, సంధ్య,మాధవి, లలిత, మహేశ్వరి,మమత, అప్రజిత. శైలజ, లక్ష్మీ, ఉపేంద్ర, మానస ,గంగ విద్య ర్థుల తల్లితండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# యువత వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకోవాలి

## - సినీ నటుడు జెసి ప్రదీప్

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 22 ( వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని టూరిజం పార్కులో జేసిఐ (స్వచ్ఛంద సంస్థ) సికింద్రాబాద్ వాకర్ టౌన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ నటుడు జేసీ ప్రదీప్ హాజరై మాట్లాడుతూ . వ్యక్తిత్వ వికాసం, పర్సనల్ డెవలప్మెంట్, చైతన్యం అంశాలపై అవగాహన కల్పించారు.యువత స్వతహాగా ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవాలని




, తన స్వశక్తితో తాను బ్రతకాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగా లపై ఆధార పడకుండా పదిమందికి ఉపాధి కల్పించేలా బ్రతకాలన్నారు. ఈ కార్యక్రమంలో జే ఈ ఈ సి ఐ జోన్ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, జోన్ ఐజేసీ ఆఫీసర్ రామకృష్ణ, జోన్ కోఆర్డినేటర్ గాయత్రి, శివకుమార్ , మనిషి గౌడ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పడమటి సోమారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో

# జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

### ఉత్తీర్ణత శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

### హెడ్మాస్టర్, ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ

**భువనగిరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22(వార్త వేదిక):** జిల్లాలోని బీబీనగర్ మండలం, పడమటి సోమారం ప్రాథమిక ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఉపాధ్యాయుల యొక్క హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి, ఎంత మంది స్టాఫ్ ఉన్నారని, ఎంతమంది సెలవులో వెళ్ళారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఈరోజు విద్యార్థుల సంఖ్య అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏం వండుతున్నారని అడిగి తెలుసుకోని వారికి మంచి భోజనం అందించాలని, మంచి న్యూట్రిషన్ భోజనం పెడితే విద్యార్థుల జ్ఞాపక శక్తి పెరిగి మంచిగా చదువుతారని తెలిపారు. విద్యార్థులకు గణితంలో టేబుల్స్ బాగా





నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా పెంచే విధంగా చూడాలని, విద్యార్థులకు డిజిటల్ క్లాసులో మరియు ప్రొజెక్టర్ ద్వారా పాఠాలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే వారిని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని హెడ్మాస్టర్ కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి, చదివించి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రంగయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 2025 బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డు అందుకున్న సైనిక గ్రూప్

**ఆలేరు/వార్తా వేధిక సూర్య :** సైనిక గ్రూప్ రెండు తెలుగు రాష్ట్రాలలో త్రివిధ దళాల్లో చేరడానికి ఆసక్తి ఉన్న నిరుపేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి కావలసిన స్టడీ మెటీరియల్ అందజేస్తూ ప్రతిరోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో సైనిక వాట్సాప్ గ్రూప్ ద్వారా 8000 మందికి ఉచితంగా ఆన్లైన్లో కోచింగ్,ప్రీవియస్ పేపర్లు,జూమ్ మీటింగ్ ద్వారా త్రివిధ దళాలలో ఉద్యోగం చేస్తున్న వారితో మోటివేషన్ క్లాసెస్ నిర్వహిస్తూ ఇప్పటిదాకా వందమందికి పైగా భారత సైన్యంలో చేరడానికి కారణం అయ్యారు.

అలాగే సైనిక గ్రూప్ తెలుగు రాష్ట్రాలలో ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నప్రసాదాలు,ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం,ఆపదలో ఉన్న నిరుపేదలకు తమ వంతు సహాయం చేస్తున్న సైనిక గ్రూప్ సేవలను గుర్తించి ఈరోజు హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో జరిగిన నేషనల్ అవార్డు ఫంక్షన్ లో సైనిక గ్రూప్ సభ్యులను గజమాలతో ఘనంగా సత్కరించి 2025 బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డ్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి ,బీసీ కార్పొరేషన్ చైర్మన్ ఒక్కలభరణం.కృష్ణమోహన్ మరియు సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేరెళ్ల.మలాద్రి , సింగర్ అర్జున్ ,సినీ యాక్టర్, హీరో నరేష్ పాల్గొన్నారు.సైనిక గ్రూప్




వ్యవస్థాపకులు లోకేష్ ముదిరాజ్,ప్రసాద్ ముదిరాజ్,శివ కుమార్ యాదవ్,లాటి సాయికుమార్లు ఒకవైపు ఉద్యోగం చేస్తూనే ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేస్తున్న వ్యవస్థాపకులను పలువురు సామాజిక వేత్తలు,ప్రముఖులు అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలను ఇంకెన్నో నిర్వహించాలి అని సూచిస్తూ ఘనంగా సత్కరించారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం

**గుండాల వార్త వేదిక సూర్య శనివారం 22:** నాగాయపల్లి గ్రామానికి చెందిన మసాపక పర్షరాములు S/o రాములు మరణించారు విషయం తెలుసుకున్న గ్రామ యువకులు కుటుంబానికి పరామర్శించి . 7,000 రూపాయలు ఆర్థిక సహాయం మరియు 50. కేజీల బియ్యం అందజేశారు.



ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు రహ్మత్ షరీఫ్, గ్రామ యువకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.


# ఉరివేసుకోని యువకుడు మృతి

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :** మోటకొండూరు మండలంలోని అమ్మనబోలుకు చెందిన జెటంగి మహేష్ ఉరివేసుకోని మృతిచెందాడు.తల్లిదండ్రులు మృతునికి ఇటీవల పెళ్ళి కదిర్చినట్లు,పెళ్ళిపై ఆసక్తి లేక శుక్రవారం ఉదయం నుండి కనపడకపోతే తల్లిదండ్రులు ఎక్కడ వెతికినా దొరకలేదని శనివారం ఉదయం స్టోర్ రూమ్ లో ఉరివేసుకోని మృతిచెందినట్లు తండ్రి కోంరయ్య పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మోటకొండూర్ ఎస్ ఐ ఎన్ ఉపేందర్ తెలిపారు.



### మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పరామర్శ

జటంగి మహేష్ భౌతిక దేహానికి మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అనారోగ్యంతో ఇటీవల మరణించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు క్యాసగల్ల కిష్టయ్య ఆకాల మరణానికి చింతిస్తూ,వారి కుటుంబనికి బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మోటకొండూరు మండల మాజీ జడ్పిటిసి పల్లా వెంకట్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు,సెక్రటరీ జనరల్ ఎర్ర మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు



బీస బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కాసుల లవన్ రెడ్డి, యువజన నాయకులు జివిలికపల్లి వెంకటేష్ ,యువజన అధ్యక్షుడు రేగొండ రాంబాబు, బోట్ల ప్రశాంత్,ఎగమాటి వెంకటరెడ్డి, పోలపాక స్వామి, ఎగమాటి అంజిరెడ్డి,గంగారపు ఆగయ్య,సుదర్శన్,సంగు రాంరెడ్డి, శిగ సాయి,బండి సాయి,రంగు మహేష్,కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా జయశ్రీ నియామకం

**మోత్కూరు: ఫిబ్రవరి 22 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మున్సిపల్ కేంద్రానికి చెందిన ముద్దం జయశ్రీ పట్టణ అధ్యక్షురాలు గా అన్నెపు పద్మ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం నాడు రాష్ట్ర అధ్యక్షరాలు సునీతారావు, జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ చేతుల మీద నియామక పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా జయశ్రీ, పద్మ లు మాట్లాడుతూ మహిళ ఎదుర్కొంటున్న సమస్యలపై తాము ముందుండి సమస్యల పరిష్కారినికై కృషి చేస్తామన్నారు.

# పాలడుగులో ఘనంగా సీతారామచంద్ర కల్యాణోత్సవం

**మోత్కూరు, ఫిబ్రవరి 22 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు బండ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛరణలు, విశేష అలంకరణలు, మంగళ వాయుద్యాల నడుమ.భక్తి పారవశ్యంతో అర్చకులు శాస్త్రోక్తంగా వేడుకలు జరిపారు. కళ్యాణంలో గ్రామ ప్రముఖులు మాజీ సర్పంచ్ మరిపెల్లి యాదయ్య దంపతులు, గుండు



కృష్ణమూర్తి దంపతులు, పులగం వెంకట్ రెడ్డి దంపతులు, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్ ,గ్రామ పెద్దలు సింగిరెడ్డి నర్సింహ్మారెడ్డి, అంతటి నర్సింహ్మా,, యాస నర్సిరెడ్డి, గుదే మధుసూదన్ యాదవ్, పబ్బు హనుమయ్య, బరిగెల నారాయణ, ఆల్ల సోమప్ప , కొంపెల్లి అంజయ్య, మరిపెల్లి చంద్రయ్య, బొడిగె వీరయ్య, బరిగెల సూర్యనారాయణ తదితరులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.






# గోడ గడియారాలు పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 22 ( వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సీనియర్ నాయకుడు గడ్డం లక్ష్మయ్య పంతులు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ప్రకాష్ భూదాన్ పోచంపల్లి లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నేతాజీ యువజన సంఘానికి సుమారు రూ. 50 వేల విలువగల గడియారాలను శనివారం పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు గునిగంటి రమేష్ గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకుడు కొయ్యడ నరసింహ, నాయకులు బైరు రామాంజనేయులు, డబ్బికా ర్ సాహే ష్ , ఏలే హరి శంకర్ , కుక్క కుమార్ , గునిగంటి వెంకటేష్ , తండ రమేష్ , వంగూరి రాజు , పిట్ట శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

**- మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 22 ( వార్త వేదిక సూర్య):** పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. చదువుతోపాటు వినయ




విధేయతలు పాటించాలని సూచించారు .ప్రస్తుత పరిస్థితులు అనుగుణంగా విద్యార్థుల మనస్తత్వాలను జాగృతి పరిచే దిశగా సెలబ్రేషన్స్ నిర్వహించారని అన్నారు. విద్యార్థులకు నిర్వహించిన చదువు ఆటలు సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి. సురేష్ రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ హరిప్రసాద్ , అధ్యాపకులు తులసి, వెంకటేశ్వర్లు, శివశంకర్, సాయి వర్ధన్,వెంకటేష్, సంతోష్ కుమార్, వెంకట్ రెడ్డి, చందన, శ్రీదేవి,మంజుల, పర్వీన్, యు డి సి ప్రవీణ్ కుమార్, రాజేష్, లక్ష్మీ, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు .

# శ్రీ మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి అందజేత

**భువనగిరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22(వార్త వేదిక):** రామన్నపేట మండలంలోని నిధాన్ పల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ శ్రీ మల్లిఖార్జున స్వామి వారు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్



కుమార్ రెడ్డి కిబ్ మాజీ సర్పంచ్ గుత్తా నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో గుత్తా శ్రీనివాస్ రెడ్డి, కట్టగురి ప్రసాద్, బొడ్డుపల్లి సాలి, కొండ వెంకటేష్, పబ్బతి చింటూ గౌడ్, కడారి రాజశేఖర్, బొడ్డుపల్లి మహేష్, తదితరులు పాల్గొని అందజేశారు. ఈనెల 26 నుండి మార్చి 01 వరకు మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు ఎంపీ హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆలయ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ బ్రహ్మోత్సవాల నిర్వహణకు శుభాకాంక్షలు తెలుపుతూ, తప్పకుండా హాజరు అవుతానని తెలుపుతూ, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపను పొందాలని ఆకాంక్షించారు.

## కాచం వెంకటమ్మ కుటుంబాన్నీ పరామర్శించిన నాయకులు

**గుండాల వార్త వేదిక సూర్య ఫిబ్రవరి 22:** శనివారం సుద్దాల గ్రామానికి చెందిన కాచం వెంకటమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకొని కాసం లక్ష్మీ నారాయణ భాగ్యమ్మ తల్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాచం వెంకటమ్మా ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నరు. ఈ సందర్భంగా కాసం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుద్దాల అఖిలపక్షం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని మనోద్యరాన్ని తెలిపారు.




# పదవ తరగతి 100% ఫలితాలకు కృషి

**మోత్కూరు ఫిబ్రవరి 22(వార్త వేదిక సూర్య):** పదవ తరగతి వార్షిక పరీక్షలలో 100% ఉత్తీర్ణతే ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఇప్పటికే అన్ని సబ్జెక్టులు సెలబస్ పూర్తి చేసి డివిజన్ చేసే పనిలో ఉపాధ్యాయులు ,రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ఈ క్రమంలో

## చక్కటి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం

**జి.ప.ఉ.పా ప్రదానోపాధ్యాయులు, మోత్కూరు ( ఎం.ఈ.ఓ) తీపిరెడ్డి గోపాల్ రెడ్డి**



మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి అన్ని సబ్జెక్టుల వారీగా ప్రణాళికలతో ముందుకువెళ్తున్నాం.. తమ పాఠశాలలో 100%" ఫలితాలను సాధించడంతోపాటు జిల్లాలో తమ పాఠశాలను ముందజలో ఉండేందుకు ఉపాధ్యాయుల సహకారంతో పకడ్బందీగా కృషి చేస్తున్నాం.



సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సమయంలో ఆకలి కావడంతో ఏకాగ్రత కోల్పోవడాన్ని గ్రహించి ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ఫిబ్రవరి 1 నుంచి పరీక్షలు పూర్తయ్యే వరకు అందిచే విధంగా చర్యలు చేపట్టింది. అల్పాహారం పథకం విజయవంతంగా కొనసాగుతుంది విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ రోజువారీగా ఒక సబ్జెక్టు చదివిస్తూ సాయంత్రం ఆ సబ్జెక్టుకు పరీక్షలు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 919 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 12,549 మంది పదవ తరగతి వార్షిక పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 3,362 విద్యార్థులు. వ్రాయనున్నారు వీరికి సాయంత్రం ఉడికించిన శనగలు, పెసర్లు బొబ్బర్లు,పల్లి పట్టీలు ఇలా రోజుకో రకంగా విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ చదువులపై ఏకాగ్రత పెట్టే విధంగా చక్కటి ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది.

# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పై అసమ్మతి అవాస్తవం: సురేష్

**మోత్కూరు ఫిబ్రవరి 22 (వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేక( కళ్ళుండి చూడలేక )కొంత మంది పనిగట్టుకొని సామెల్ పై దుష్ప్రచారం చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం నాడు మండలంలోని సదర్శాపురం గ్రామంలో గోదావరి జలాలకు పూజలు చేయాలని గ్రామస్తులు కోరిక మేరకు అక్కడికి వెళ్లి పూజలు చేసిన ఎమ్మెల్యే సామేల్ కు స్థానికులు తమ సమస్యలు చెప్పడానికి వెళ్తే దాన్ని కొంతమంది వక్రీకరించి ఎమ్మెల్యేను అడ్డుకున్నారని తప్పుడు ఆరోపణలు వారు చేస్తున్నారని ఇది పూర్తిగా అవాస్తమని అన్నారు. ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఎమ్మెల్యే అందుబాటులో ఉంటున్నారని దీన్ని జీర్ణించుకోలేక ఎంపీ మంత్రుల ఫ్లెక్సీలో ప్రోటోకాల్ పాటించలేదని అంటున్నారని ఫ్లెక్సీలో సధర్శ పూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తొందరపాటు వల్ల పొరపాటు జరిగిందని..కింద పడిన ఫ్లెక్సీని చూపిస్తూ పెద్ద రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పై ఆవాకులు చవాకులు పేలితే సహించే లేదని హెచ్చరించారు.



## ఎస్ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిగ్భ్రాంతి

**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 22 .(వార్త వేదిక సూర్య)** ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎస్ఎల్బీసీటన్నెల్ స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14 కిలోమీటర్ ఇన్లెట్ వద్ద (దోమలపెంట దగ్గర) సి పేజ్ ను పూడ్చివేసిన కాంక్రీట్ సెగ్మెంట్ స్లిప్ అవడంవల్ల ప్రమాదం జరిగిందని తెలిపారు.టన్నెల్ వద్ద పైకప్పు కూలి పలువురికి గాయాలైన సమాచారం అందిన వెంటనే సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు.









## జాతీయ మానవ హక్కుల కౌన్సిల్(ఎన్హెచ్.ఆర్.సి) యాదాద్రి జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా యాదయ్య,మహేష్ ఎంపిక

**మోత్కూరు, ఫిబ్రవరి 22 వార్త వేదిక సూర్య):** సమాజంలో జరుగుతున్న అన్యాయలపై ప్రశ్నించడమే మానవహక్కుల సంఘం ఎంతో ఉపయోగపడుతుందని జాతీయ మానవ హక్కుల చైర్మన్ సంపత్ కుమార్, రాష్ట్ర చైర్మన్ బుర్ర రమేష్లు అన్నారు. శనివారం నాడు హన్మకొండ జరిగిన రాష్ట్ర స్థాయిలో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎన్.హెచ్.ఆర్.సి. యాదాద్రి భువనగిరి నూతన అధ్యక్ష కార్యదర్శులుగా నియమించారు.మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన కురిమేటి యాదయ్య ను జిల్లా అధ్యక్షుడు గా సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన కోల మహేష్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ ఉత్వర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు యాదయ్య, మహేష్ మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ మానవ భంగాలు జరిగినప్పుడు గానీ, అవినీతి అక్రమాలపై ప్రశ్నించడంతో పాటు ప్రజలకు చైతన్యం చేయడమే తమ ధ్యేయమని అన్నారు.తమ నియమానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు సంపత్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర రమేష్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## నల్గొండ జిల్లాలో 7000 కోళ్లు మృతి!

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య):** కేతపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో బర్డ్ ఫ్లూ వ్యాధితో 7000 కోళ్లు మృతి హైదరాబాద్ నుండి జోనల్ డాక్టర్లు వచ్చి పలుమార్లు వైద్యం అందించిన ఫలితం లేదంటున్న పౌల్ట్రీ రైతు. 7000 కోళ్లు మరణించడంతో జెసిబి సహాయంతో పూడిక తీసి పాతిపెట్టిన రైతు, 3 లక్షల వరకు నష్టపరిహారం జరిగిందని రైతు ఆవేదన, ప్రభుత్వం గానీ ప్రీమియం కంపెనీ గాని ఆదుకోవాలని కోరిన రైతు.




# సంఘాలు ఏకమైతేనే కులానికి బలం...

**తెలంగాణ బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు**

**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):** సంఘాలు ఏకమైతే కులానికి బలమని తెలంగాణ బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు వెల్లడించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం 2025 డైరీని ఆవిష్కరించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ బెస్త సేవా సంఘం అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బెస్త కుల బంధువుల చైతన్యం కోసం అనాదిగా గంగపుత్ర సంఘాల పేరుతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అయితే తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ప్రముఖ కవి గాయకులు అంబటి వెంకన్న స్థాపించినటువంటి తెలంగాణ బెస్త సేవా సంఘం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వినూత్న కార్యక్రమాలు చేపట్టి ఉద్యమ సమయంలో కీలక భూమిక పోషించింది అన్నారు. గతంలో సంఘం క్యాలెండర్ లను గొప్పగా ఆవిష్కరించడం జరిగింది అని,అనేక సభలను, సమావేశాలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది అన్నారు. బెస్తకుల బంధువుల ఐక్యతను కోరుకుంటూ ఏ సంఘం, ఏ కార్యక్రమం చేపట్టిన, కులానికి బలాన్ని చేకూర్చే ఏ కార్యక్రమానికైనా మేము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని ప్రకటించడం జరిగింది. గంగపుత్ర, బెస్త సంఘాలు ఐక్యంగా పోరాడితేనే మన చెరువు- కుంటలు మనకు దక్కుతాయని, మన హక్కులు మనం కాపాడుకోగలమని ఆయన పిలుపునిచ్చారు . సంఘాలు ఎన్ని ఉన్నప్పటికీని ఒక ఉమ్మడి కార్యాచరణ లేకపోతే ఆ సంఘాలు నిర్వీర్యం కావడమే కాకుండా, కులానికి కూడా నష్టం జరిగే ప్రమాదం ఉన్నదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసినారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ కి, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ కి, కార్యక్రమ నిర్వాహకుడు తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు ధనరాజు కి, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ తోపారపు గంగాధర్ కి హాజరైన ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసినారు. అతి త్వరలోనే ఈ సంఘం డైరీ ని నల్లగొండలో కూడా ఆవిష్కరిస్తామని ఆయన అన్నారు.

## సింగం భాష మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పిల్లి రామరాజు యాదవ్

**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22. (వార్త వేదిక సూర్య):** తిప్పర్తి మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన సింగం భాష శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగ్గిలి మరణించ్చాడు . శనివారం



భాష నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసినారు.

## కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కొరివి శివరాం పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నా నకిరేకల్ ఎమ్మెల్యే

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య):** నార్కెట్పల్లి మండలం ఏపి లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కొరివి శివరాం జన్మదినం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో సత్కరించి, కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.






## శ్రీశైలం సొరంగంలో జరిగిన ఘటనకు సిపిఎం తీవ్ర దిగ్భ్రాంతి

**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 22. వార్త వేదిక సూర్య):** శ్రీశైలం సొరంగ మార్గం వద్ద రిటైన్ వాల్ ఒక్కసారిగా కుప్ప కూలిపోయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట సమీపంలో ఎడమవైపు సొరంగ మార్గం 14 కిలోమీటర్ల వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుందని అన్నారు. ఇంకా ఎనిమిది మంది జాడ తెలియాల్సి ఉన్నదని తోటి కార్మికులు చెబుతున్నారని చెప్పారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంపై తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి

**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 22.(వార్త వేదిక సూర్య):**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని ఆయన





కోరారు.సకాలంలో స్పందించి, సహాయక చర్యలు అందించిన మంత్రులను , అధికారులను ఆయన అభినందించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14 కిలోమీటర్ ఇన్లేట్ వద్ద (దోమలపెంట దగ్గర) సి పేజ్ ను పూడ్చివేసిన కాంక్రీట్ సెగ్మెంట్ స్లిప్ అవడంవల్ల ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపినట్లు ఆయన చెప్పారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ ఫిబ్రవరి 22(వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం పిఏ పల్లి మండల పరిధిలోని యల్లాపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ శనివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ని ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి,శాలువాతో సత్కరించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గ ప్రజలంతా సుఖశాంతులతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారిని ప్రార్థించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల్,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోద్య నాయక్, మాజీ ఎంపీపీలు తెర సత్య నారాయణ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మండల నాయకులు వెంకట్ రెడ్డి,మాజి ఎంపీటీసీ నారాయణ నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ ఫిబ్రవరి 22 (వార్త వేదిక సూర్య):**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుంటిమడుగు గ్రామంలో నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,స్వామి వారిని దర్శించుకొని శనివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే



నేనావత్ బాలు నాయక్ ఆ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉండమల్లపల్లి పి ఎ సి ఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి దిగ్భ్రాంతి

**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22.(వార్తా వేదిక సూర్య)**



ఎస్ఎల్‌బీసీ టన్నెల్, స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14కిలోమీటర్ ఇన్లేట్ వద్ద (దోమలపెంట దగ్గర)సి పేజ్ ను పూడ్చివేసిన కాంక్రీట్ సెగ్మెంట్ స్లిప్ అవడంవల్ల జరిగిన ప్రమాదంపై దిగ్భ్రాంతి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# మాజీ సర్పంచ్ శ్రీరాములు కొడుకును పరామర్శించిన కూసుకుంట్ల

**ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ శ్రీరాములు కుమారుడు పవన్**

**బి.యన్ రెడ్డిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పవన్ కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి**

**మర్రిగూడ ఫిబ్రవరి 22 న్యూస్.(వార్త వేదిక సూర్యా):** మర్రిగూడ: వట్టిపల్లి మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు కుమారుడు ఎడ్ల పవన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. పవన్ ప్రస్తుతం హైదరాబాద్ బియన్ రెడ్డి నగర్ లోని ప్రైవేట్



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆసుపత్రికి చేరుకొని పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నాడు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం ఎడ్ల శ్రీరాములు ను పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చాడు. భగవంతుడి దయవల్ల పవన్ ఆరోగ్యం కుదుటపడుతున్నదని ఎలాంటి ఆందోళన చెందవద్దని శ్రీరాముల కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చాడు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, సహకార సంఘం చైర్మన్ బాల నరసింహ, సీనియర్ నాయకుడు రామిడి వెంకటరమణారెడ్డి,మాజీ ఎంపీటీసీ పూరిపక్క సరితానగేష్, మాజీ సర్పంచులు చెరుకు లింగం గౌడ్, ఐలి లక్ష్మీనరసింహ గౌడ్ మొలిగిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఉన్నారు.

# 56వ హజ్రత్ అబ్బాస్ దర్గా షరిప్ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్

**దేవరకొండ ఫిబ్రవరి 22 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామం లో ఉన్న హజ్రత్ అబ్బాస్ దర్గా షరిప్ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ శనివారం నాడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ ఉర్సులో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పాల్గొన్నారు. ఇది ఎంతో ప్రాముఖ్యత గల దర్గా అని అన్నారు మతసామరష్యానికి ప్రాతిక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ అని తెలిపారు కమిటీ సభ్యులు ఘనంగా బిల్యా నాయక్ ను సన్మానించారు తదనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈసందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ ఈ ఉర్సు కార్యక్రమానికి రాష్ట్ర



నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఈ దర్గా ఎంతో ప్రాముఖ్యత తో కుడుకున్నది అని ఆ హల్లా ఆశీస్సులు అందరి పై ఉండాలని కొరుకుంటున్నానని ఆయన అన్నారు.ఈ



కార్యక్రమంలో దర్గా కమిటి చైర్మన్ కే.వి రమేష్,చాంద్ పాషా,సయ్యద్ పాష,యుసుప్ పాష, షరిప్,అబి , జైపాల్ నాయక్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ

**- సెట్విన్ కో-ఆర్డినేటర్ ఎం. సరిత**

**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 22. (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ పట్టణంలోని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు సెట్విన్ కో-ఆర్డినేటర్ ఎం.సరిత తెలిపారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న ఎడ్యుకేషన్ కోర్సులు, కంప్యూటర్ బేసిక్స్, పీజీ డిప్లమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్ , డిటిపి, అదేవిధంగా విద్యార్థినీలకు, యువతులకు కంప్యూటర్, బ్యూటీషియన్, డిప్లమా ఇన్ ఫ్యాషన్ డిజైనింగ్, టెక్ టైల్స్ డిజైనింగ్, కుట్టు మిషన్ తదితర కోర్సులలోలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.50 శాతం ఫీజు రాయితీతో విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 24 నుంచి నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో గల ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కనగల సెట్విన్ కేంద్రంలో ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సుమారు 26 రకాల కోర్సులు




అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థినీ,విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్వయం ఉపాధి కోర్సులలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థినీ, విద్యార్థులు స్వయంగా ఉపాధి పొందవచ్చని,



అదేవిధంగా జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థిని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9705041789 సెల్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా కార్మికులు రైతులు, ఉద్యమించాలి

**వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య**

**రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపు**

**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 22. (వార్తా వేదిక సూర్య):** కేంద్ర బడ్జెట్ రైతులను పేదలను కార్మికులను నిండా ముంచిన బడ్జెటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డివిమర్శించారు.

శనివారం దొడ్డి కొమరయ్య భవన్లో సీఐటీయూ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై రైతు సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సెమినార్ జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 26 సంవత్సరం గాను పెట్టిన కేంద్ర బడ్జెట్లో రైతులను వ్యవసాయ కార్మికులను అసంఘటిత రంగా కార్మికులకు మొండి చెయ్యి , చూపిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతు కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తూ గ్రామీణ రైతు కార్మికులను ముంచే పద్ధతుల్లో నిర్మల సీతారామన్ పెట్టిన బడ్జెట్ ఉందని వారు తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి 63 వేల కోట్లు




ఖర్చు పెట్టడం జరిగింది రెండున్నర లక్షల కోట్ల అవసరం ఉండగా నామమాత్రపు కేటాయింపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు గత బడ్జెట్లో కేటాయించిన కేటాయింపు తప్ప అదనంగా పెంచలేదు. సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయల ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు. అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారు. అందుకని పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలి అనేకసార్లు సూచించాము కానీ ఆ ప్రస్తావనే తేలేదు. అంటే ఈ బడ్జెట్ ద్వారా ఉపాధి హామీ రంగాన్ని ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమైతుంది భవిష్యత్తులో రద్దు చేయబోయే ప్రమాదం కూడా ఉందని అర్థం అవుతున్నద అన్నారు. రైతుల సమస్యల పైన, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా.. రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారు. అయినా ప్రధాని గారు ఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్రనో అర్థమైతుంది. అంతేకాదు హైదరాబాదు నుండి విజయవాడకు వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగైదు గంటల సమయం పడుతుంది. అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలని తెలుగు ప్రజలు కోరుతున్న. ఆ ఊసే బడ్జెట్ లో ఎత్తలేదు. మరి %దీభ్రీ% ఎంపీ ఏం చేస్తున్నారో..! ఆత్మ విమర్శ చేసుకోవాలి. మరి ఇది పేదల బడ్జెట్ ఎట్లా అవుతుంది ? అని ప్రధాన మంత్రి గారిని, నిర్మల సీతారామన్ గారిని ప్రశ్నించారు, ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్‌లా ఉన్నదని విమర్శించారు. విద్యా వైద్యాన్ని విస్మరించారు. బీహార్ కు సంబంధించిన బడ్జెట్ లాగా ఉంది. ఎందుకంటే బీహార్ ఆంధ్రప్రదేశ్ మద్దతోనే నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. కనుక ఈ బడ్జెట్ బిజెపి రాజకీయ ప్రయోజన, కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు ఈ బడ్జెట్ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య రైతు సంఘం నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి బండా శ్రీశైలం కందాల ప్రమీల సిఐటియు నాయకులు డబ్బికారు మల్లేష్ ఎండి సలీం దండంపల్లి సత్తయ్య వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు దండం పల్లి సరోజ కంబాలపల్లి ఆనందు కత్తుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సుందర్ రాజ్ యాదవ్, పూల రవీందర్‌కు

# బీసీ సంక్షేమ సంఘం మద్దతు

**నల్లగొండజిల్లాబ్యూరో,(వార్తావేదిక సూర్య):** ఈనెల 27 తారీకున జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మొదటి, రెండవ ప్రాధాన్యత ఓట్లు వెయ్యాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ, బీసీ రాష్ట్ర ఉద్యమ నేత, మాజీ డీసీఎంస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ లో పిలుపునిచ్చారు శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనారిటీలను కోరుతు. టీచర్లు అందరూ కూడా సమాజంలో మార్పు చేసే దిశలో ఉన్న మీరు రాబోయే తరాల బీసీ సమాజానికి మార్గదర్శులు అవుతారు. 75 సంవత్సరాలుగా బీసీలు ఏ విధంగా నష్టపోయారో అందరికి తెలుసు. ఇప్పుడున్న తరుణంలో ప్రతి ఒక్క పార్టీ కూడా బీసీల ఉద్యమాలతో నడుస్తున్నది. ఇప్పుడు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీలలో 26 వేలు ఓట్లు ఉన్నాయి.



కనుక ఉపాధ్యాయ మేధావులైన మీరు, భావితరాలను తీర్చిదిద్దే బాధ్యత మీ మీద ఉన్నది కావున మీ యొక్క మొదటి ప్రాధాన్యత, రెండవ ప్రాధాన్యత ఇచ్చి మన బీసీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించే బాధ్యత మీ మీద ఉన్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా బీసీలలో చైతన్యం అన్నది గుర్తించి మళ్లీ రీసర్వే చేస్తున్నారు. బీసీల తరపున వాళ్ళందరూ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీసీలందరూ ఏకమైన తరుణంలో బీసీ లో ఉన్న ఉపాధ్యాయులు మా ఓట్లు మేము వేసుకుంటామనే ఐక్యత తీసుకొస్తున్నారు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. ఈ మూడు ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులు గెలిచినట్లయితే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు యాదవ్, యాదవ విద్య వంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు, బి సి యువజన అధ్యక్షులు మునస ప్రసన్న కుమార్, యాదవ విద్య వంతుల జిల్లా ఉపాధ్యక్షులు అల్లి సతీష్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్, కేశబోయిన మల్లయ్య యాదవ్, వల్లాల సైదులు, జానపాటి శంకర్, మొదాల శ్రీనివాస్ యాదవ్, సుంకరబోయిన శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య)** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బొట్టుగూడలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులుగామారి, స్వపరిపాలనదినోత్సవంను ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన ఉపాధ్యాయుల



పాత్ర పోషిస్తూ, తరగతులను బోధించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి కుంభా వెంకటేశ్వర్ రావు ప్రధానోపాధ్యాయులు "గురువు బాధ్యతను స్వీకరించడం గొప్ప అనుభూతి. ఇది విద్యార్థులకు కొత్త అనుభవాన్ని అందించడమే కాకుండా, ఉపాధ్యాయుల కృషిని అర్థం చేసుకునే అవకాశంగా నిలుస్తుంది" అన్నారు. పాఠశాల సిబ్బంది లలిత కుమారి , ఎస్ జి టి, అనిత ,ఎస్ జి టి, షాహీన్ సుల్తానా , ఎస్ జి టి,నాగమణి , ఎస్ జి టి హాజరైనారు.. ఈ రోజున విద్యార్థులు ఉపాధ్యాయుల స్థానంలో కూర్చొని, తరగతులకు హాజరైన విద్యార్థులకు వివిధ అంశాలపై బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారడం తో వారికి బోధనా విధానాలు, విద్యార్థులతో కలిసిమెలిసి ఎలా ఉండాలో అర్థమయ్యే అవకాశం లభించినది.డి ఈ ఓ గా నందిని,డిప్యూటీ ఈ ఓ గా మనుశ్రీ ,ఎం ఈ ఓ గా శృతి,హెచ్ఎం శ్రీవల్లి మరియు 11 మంది ఉపాధ్యాయులు /ఉపాధ్యాయినిలుగా ఒకరు పి ఈ టి గా ఒకరు ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహించినారు.






## పీఏ పల్లి మండలంలో ఘనంగా శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు

**దేవరకొండ ఫిబ్రవరి 22, (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం పి ఏ పల్లి మండలం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు బంజారా సేవా సంఘం పీఏ పల్లి వారి ఆధ్వర్యంలో శనివారం పీఏ పల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. స్వామివారికి, మాత మేరామా అమ్మవారికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు గిరిజన నాయకులు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కృషి కి చేసిన వారిలో సేవాలాల్ మహారాజ్ ఒకరన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోడియ్య నాయక్, కార్యదర్శి రామచంద్రనాయక్, మాజీ ఎంపిటిసి నారాయణ, ఉపాధ్యాయులు మున్నా నాయక్ మాజీ వైస్ ఎంపీపీ, గాసిరాం నాయక్, మాజీ సర్పంచ్ లచ్చిరాం, పాండు నాయక్, చంద్రు నాయక్, జబ్బార్ నాయక్,సీతారాం, భీమా నాయక్, యువ నేత లక్ష్మణ్ నాయక్,బాలకృష్ణ, కిషన్ నాయక్,రాము నాయక్, లాలు నాయక్, పూజారి బొడయ్య నాయక్,రాగ్య నాయక్ శ్రీరామ్, లక్ష్మణ్ నాయక్, దస్రు నాయక్,రఘు, రాజా, ఇస్లావత్ రాజు నాయక్,మోహన్,రమేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్,సోమల్లా నాయక్,కృష్ణ నాయక్, నాగు నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ ఫిబ్రవరి 22(వార్త వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి కళమ్మ – శ్రీశైలం కుమారుల (వినయ్ కుమార్, వివేకానంద) గార్ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి మండల పరిధిలోని నల్గొండ రోడ్ విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని,చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్



యాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ సైదులు , గ్రామ నాయకులు, కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన కొండ మల్లేపల్లి శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి

**దేవరకొండ ఫిబ్రవరి 22 (వార్త వేదిక సూర్య):** ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ (IBO-IIT)-(2024-2025) వాళ్లు నిర్వహించిన పరీక్షలో 7వ తరగతి IIT విభాగానికి చెందిన మన శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కొండమల్లేపల్లి బ్రాంచ్ విద్యార్థి ఎం అర్జున్





తేజ తండ్రి అంజన్ ప్రసాద్ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. రాష్ట్రంలో మొదటి స్థానం సాధించిన సందర్భంగా శనివారం నాడు దేవరకొండ పట్టణ పరిధిలో గల ఎమ్మెల్యే నివాసంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థి అర్జున్ తేజను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలిపారు. ఈ విధంగానే కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి, నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొనిరావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కొండమల్లేపల్లి మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, శ్రీ కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కట్ట వెంక రెడ్డి పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయ, విద్యార్థుల సమస్యలు బీజేపీ గెలుపుతో పరిష్కారమవుతాయి ...

### సూర్యాపేట మరియు కోదాడ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి.

**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22.(వార్త వేదిక సూర్య):** రానున్న నల్గొండ – ఖమ్మం – వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ పార్టీ ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు శానంపుడి సైదిరెడ్డి సూర్యాపేట యస్.వి ఇంజనీరింగ్ కళాశాల, కోదాడ లోని కేఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో పలు ఉపాధ్యాయ సంఘాలను కోరారు. జాతీయ విద్యా విధానాలను శాస్త్రీయంగా, ప్రస్తుత సాంకేతిక పరిస్థితులకు అనుకూలంగా



తీర్చిదిద్దేందుకు కేంద్రంలోనే బీజేపీ ప్రభుత్వం రూపొందిస్తున్నదని , ఉపాధ్యాయ మిత్రులు రాబోయే తరాలకు మార్గదర్శిగా ఉండే ప్రభుత్వ ప్రతినిధిని బీజేపీ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులు తీకుళ్ళ సాయి రెడ్డి , డా.మురళీధర్ రెడ్డి, నూనె సులోచన , బొలిషెట్టి కృష్ణయ్య గారు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి నిన్ను తరిమేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

### చంద్రబాబు నాయుడును తెలంగాణ నుంచి తరిమేస్తాననడం సభ్యత కాదు

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసిన టీడీపీ నాయకులు

**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 22.(వార్త వేదిక సూర్య):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలంగాణ నుంచి తన్నేస్తామని తరిమేస్తామని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని తాను తీవ్రంగా ఖండిస్తున్నాను సూర్యాపేట నియోజకవర్గం టిడిపి అధ్యక్షులు నాతాల రాం రెడ్డి అన్నారు. మాజీమంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిరసనగా నియోజక



వర్గ టిడిపి ఆధ్వర్యంలో శనివారం స్థానిక వానిజ్య భవన్ సెంటర్లో ధర్నా నిర్వహించి మాజీమంత్రి జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. పదెండ్లు మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డి తన హుందాను మరచి మాట్లాడడం సరికాదన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నాగారం నుంచి వచ్చిన మిమ్మల్ని సూర్యాపేట ప్రజలు మూడుసార్లు గెలిపించానే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

మీరు ఎక్కడైనా వెళ్లి రాజకీయాలు చేయవచ్చు కానీ చంద్రబాబు తెలంగాణకు వస్తే తన్నుతా తరుముతాం అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మాజీ మంత్రిగా శాసనసభ్యులుగా సభ్యతతో ఉండాలి గౌరవప్రదమైన విమర్శలు చేయాలని వెంటనే నారా చంద్రబాబు నాయుడుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ ధరావత్ వెంకన్న, నియోజకవర్గం టిడిపి నాయకులు రవి నాయక్, శెట్టిపల్లి సైదులు, ఏర్పుల లింగయ్య, కలపట్ల వెంకన్న, గోవిందా చారి, నకిరేకల్ వీరారెడ్డి, కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్బిసి టన్నల్‌లో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి

### గల్లంతైన ఎనిమిది మంది కార్మికులను కాపాడాల.

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22. (వార్త వేదిక సూర్య):** ఎస్ ఎల్ బి సి దోమల పెంట టన్నెల్ దగ్గర జరుగుతున్న పనులలో శనివారం పనిచేస్తుండగా పైకప్పు కూలి ప్రమాదం సంభవించడం విచారకరమని ఎనిమిది మంది గల్లంతైనట్టుగా ప్రకటనలు వస్తున్నాయని తక్షణమే ఆర్మీ ని దించి వీరి ప్రాణాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా నాగార్జున మీడియాతో మాట్లాడుతూ గతంలో ఐదు సంవత్సరాల కింద కురిసిన భారీ వర్షాలకు సొరంగం దగ్గర పనులు పూర్తిగా బంద్ అయినాయని మిషిన్లు కూడా నీటిలో మునిగిపోయాయని అది తెలిసిన గాని రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా తిరిగి పనులను ప్రారంభించడం జరిగిందని ముందు జాగ్రత్తలు పాటించకుండా ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో గుర్తించకుండా పనులు చేపట్టడం వల్లే ఈరోజు ఈ ప్రమాదాన్ని కారణమైందని అన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కంపెనీ యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం వహించడం వల్లే ఇటువంటి



ప్రమాదాలు జరుగుతున్నాయని వీటికి గుత్తేదారుగా ఉన్న జయప్రకాష్ నారాయణ కంపెనీ బాధ్యత వహించాలని ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా వ్యవహరించకుండా పూర్తిస్థాయి విచారణ చేయకుండా వదిలేస్తున్నారని దీనివల్ల ప్రమాదాలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయని విమర్శించారు. ఇప్పుడు టన్నుల దగ్గర జరిగిన ప్రమాదంలో పూర్తిస్థాయిలో ఉన్నత స్థాయి దర్యాప్తు చేయాలని ఎందుకు బాధ్యులైన జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కంపెనీ పై చర్యలు చేపట్టాలని అధికారుల నిర్లక్ష్యం ఉంటే వారి పైన కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్మీని దించేనా యుద్ధ ప్రాతిపదికన తప్పిపోయిన ఎనిది మందిని కాపాడాలి.

# ధాన్యం విక్రయించి వస్తుండగా రూపాయలు 1. 70 లక్షలు చోరీ

**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (వార్త వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం గొండ్రియల గ్రామంలో ధాన్యం వికరించి వస్తుండగా రూపాయలు 1. 70 లక్షలు చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది. కోదాడ రూరల్ సీఐ రంజిత్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గుండ్రుయాల గ్రామానికి చెందిన కొండ బాల పుల్లయ్య అనే రైతు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో ధాన్యం అమ్మగా వచ్చిన 1.70 లక్షల నగదును తీసుకొని స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో స్కూటీపై వచ్చిన ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ముగ్గురు దొంగలు పుల్లయ్య పై దాడి చేసి నగదు దొంగిలించారని తెలిపారు. చోరీ జరిగిన సంఘటన అనంతగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు. విందు తల వద్ద నుండి బైక్, రెండు సెల్



ఫోన్లు,1. 70 లక్షల నవుతున్న స్వాధీనం చేసుకొని నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.నిందితులు నేరచరిత్ర కలిగిఉన్నవారిని తెలిపారు.కేసును చేదించడంలో ప్రతిభ ఘనపరిచిన సిబ్బందికి సిఐ అభినందనలు తెలిపారు





## తపస్ బలపరిచిన పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి.

**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 22. (వార్త వేదిక సూర్య):** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) బలపరిచిన బీజేపీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్థానిక కేపీఆర్ మెమోరియల్ జూనియర్ కళాశాల మరియు వినూత్న జూనియర్ కళాశాల అధ్యాపకులను కలిసి కరపత్రాలు అందిస్తున్న బీజేపీ జిల్లా నాయకులు నేవర్సు నీరజ,గుండెబోయిన కొండల్, బాకీ నర్సింహ్మా బూత్ అధ్యక్షుడు కరుణ్ కుమార్

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

### - కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22 (వార్త వేదిక సూర్య):** పుట్టబోయేది ఆడబిడ్డ, మొగ బిడ్డ అని పరీక్షలు చేసి తెలుసు కొనినా, ఆడపిల్ల అని తెలుసుకుని అబార్షన్ చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ హెచ్చరించారు.

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పిసిపియన్డిటి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టంపై సమీక్షించినారు. ఈ చట్టంపై అందరూ అధికారులు విస్తృతంగా జిల్లాల్లో అవగాహన కల్పించాలన్నారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో నిర్వహిస్తున్న అల్ట్రా సౌండ్ స్కానింగ్




సెంటర్లను విరి విరిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పాఠశాలలో కళాశాలలు, డిగ్రీ కళాశాలలో ,వైద్య కళాశాలలో మరియు కేజీబీవీ పాఠశాలలలో ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలు ఎక్కడైతే సమూహంగా ఉన్నచోట చట్టం యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యత పై ప్రచార సామాగ్రి కళాజాతతో ప్రచారం చేయాలన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన అబార్షన్లు చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం జిల్లాలలో ఈ చట్టంపై నిర్వహిస్తున్న కార్యక్రమాలపై తీసుకున్న చర్యలపై వివరించినారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డి.ఎస్.పి రవి,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత రాణి, డాక్టర్ నాజియా, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చంద్రశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించ కూడదు

### పదో తరగతి పరీక్షల్లో జిల్లాలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 22. (వార్త వేదిక సూర్య):** మార్చిలో జరుగు పదవ తరగతి వార్షిక పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశము నందు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తో కలిసి జిల్లాలోని హై స్కూల్ హెడ్ మాస్టర్లు, మండల విద్యాధికారులు, చీఫ్ సూపర్డెంట్స్, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు మాట్లాడుతూ రాబోవు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను జిల్లాలో నిర్వహించుటకు అధికారులు అందరూ సన్నద్ధంగా ఉండాలని, ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా పకడ్బందీగా నిర్వహించుటకు కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అందుకుగాను పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వెంటిలేషన్, లైటింగ్, బల్లలు ఉండే విధంగా చూసుకోవాలని. విద్యార్థులు కింద కూర్చోబెట్టి పరీక్షలు రాయించకూడదని అన్నారు. ప్రతి విద్యార్థిని పరీక్ష హాల్లోకి అనుమతించే ముందు గేటు వద్దనే క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, మగ విద్యార్థులను మగ ఉపాధ్యాయులతో, ఆడ పిల్లలను లేడీ టీచర్స్ తో తనిఖీ చేయాలని, ఎలాంటి సెల్ ఫోన్ లను పరీక్ష హాల్లోకి అనుమతించకూడదని, సీసీ కెమెరాలు ఉన్న పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో ముందుగానే 18వ తారీకు లోపు రిపోర్టు సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు.

చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు ప్రవేశద్వారం వద్ద విద్యార్థులను తనిఖీ చేసేలా చూడాలి.

ఎట్టి పరిస్థితుల్లోనూ, పరీక్షా పనిలో పాల్గొనని వ్యక్తులను పరీక్షా కేంద్రాలలో అనుమతించకూడదు అదే ప్రాంగణంలో "%ూ%" మరియు "%దీ%" కేంద్రాలు ఉంటే, డి ఇ ఓ, ప్రధాన సూపరింటెండెంట్లు, రెండు కేంద్రాల డిపార్ట్మెంటల్ అధికారులకు తగినంత వసతి, ఫర్నిచర్, ఇతర అవసరాలను అందించాలి. ప్రశ్న పత్రాలను ఇన్విజిలేటర్లకు అప్పగించే ముందు ప్రశ్న పత్రాలను సబ్జెక్ట్ మరియు కోడ్‌కు సరిగ్గా ధృవీకరించాలి, ఏదైనా ప్యాకింగ్ తప్పులు ఉంటే, అటువంటి ప్రశ్న పత్రాలను చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లుకు సంయుక్తంగా వెంటనే తిరిగి ఇచ్చివేయాలనీ, గోప్యంగా మూసివేయాలి. ఇన్విజిలేటర్లు అభ్యర్థులకు తప్పు కలయిక యొక్క ప్రశ్న పత్రాలను జారీ చేయకుండా జాగ్రత్త తీసుకోవాలి. వాటర్‌మెన్ ద్వారా నీటిని అందించడంతో పాటు పరీక్షా కేంద్రాల యొక్క వివిధ ప్రదేశాలలో నీటి కుండలను ఏర్పాటు చేయడం ద్వారా అభ్యర్థులకు తాగునీటి సౌకర్యాలు అందించాలి. వేర్వేరు టాయిలెట్ సౌకర్యాలను పరీక్షా కేంద్రాలలో బాలికలకు, బాలురలకు ఏర్పాటు చేయాలి. పరీక్షా హాలులో అంధ అభ్యర్థుల కోసం స్క్రైబర్‌ను ముందుగానే నియమించాలి. నియమించబడిన లేఖకుడు యొక్క అర్హత %×శ% ప్రమాణాన్ని మించకూడదు చీఫ్ సూపరింటెండెంట్‌తో సహా పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్‌లను తీసుకురావడానికి ఎవరినీ అనుమతించలేదు. వైద్య సిబ్బంది, పోలీసులు, ఇన్విజిలేటర్లు మరియు కార్యాలయ సిబ్బంది మొబైల్ ఫోన్‌లను పరీక్షా కేంద్రానికి తీసుకురాకూడ చూడటం చీఫ్ సూపరింటెండెంట్ యొక్క ఏకైక బాధ్యత. గుర్తింపు కార్డులు అన్ని చీఫ్ సూపరింటెండెంట్లు / డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు / ఇన్విజిలేటర్లు, వాటర్‌మెన్‌కు సరఫరా చేయబడతాయి. వారు పరీక్షా సమయంలో ఐడి కార్డులు ధరించాలి. పరీక్షా పనిలో పాల్గొనని వ్యక్తులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించకూడదని అదనపు




కలెక్టర్ అన్నారు. రాబోవు పదవ తరగతి వార్షిక పరీక్షలలో జిల్లాలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని, అందుకుగాను హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు కృషి చేయాలని, వార్షిక ప్రశ్నలకు ఇంకా సమయం ఉన్నందువలన చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సాయంత్రం పూట అదనపు క్లాసులు నిర్వహించాలని ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని అదనం కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి శీనయ్య, హై స్కూల్ హెడ్మాస్టర్లు, మండల విద్యాశాఖ అధికారులు, చీఫ్ సూపరింటెండ్స్, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం బాధాకరం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**

నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22.(వార్త వేదిక సూర్య): నాగర్ కర్నూలు: శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ సొరం గంలో జరిగిన ప్రమాదం పై సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14 కిలోమీటర్ ఇన్లెట్ దోమల పెంట వద్ద ఉదయం ప్రమాదం సంభవించడం బాధాకరం అన్నారు. టన్నెల్ లో చిక్కుకున్న వారిని వెంటనే కాపాడి,క్షతగాత్రులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం బాధాకరం

**- ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి**



నాంపల్లి ఫిబ్రవరి 22 న్యూస్.(వార్త వేదిక సూర్య ): నాగర్ కర్నూలు: శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ సొరం గంలో జరిగిన ప్రమాదం పై నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14 కిలోమీటర్ ఇన్లెట్ దోమల పెంట వద్ద ఉదయం ప్రమాదం సంభవించడం బాధాకరం అన్నారు. టన్నెల్ లో చిక్కుకున్న వారిని వెంటనే కాపాడి,క్షతగాత్రులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు


## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ ఫిబ్రవరి 22 (వార్త వేదిక సూర్య): ఎస్ఎల్‌బీసీ టన్నెల్, స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14కిలోమీటర్ ఇన్లెట్ వద్ద (దోమలపెంట దగ్గర)సి పేజ్ ను పూడ్చివేసిన కాంక్రీట్ సెగ్మెంట్ స్లిప్ అవడంవల్ల జరిగిన ప్రమాదంపై బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పిల్లలమర్రి శివాలయ అర్చకులుగా నందీశ్వర్ తొలగింపు

నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 22. (వార్తా వేదిక సూర్య): గత కొంతకాలంగా పిల్లలమర్రి శివాలయం అర్చకులుగా పనిచేసిన నందీశ్వర్ శర్మ అలియాస్ నందయ్యను అర్చకులుగా తొలగించినట్లు పిల్లలమర్రి శివాలయాల చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు ఆరోపణలతో ఆయనను తొలగించినట్లు చెప్పారు. ఈ విషయమై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు సైతం చేసినట్లు పేర్కొన్నారు. శివాలయాల్లో పూజలు, శివరాత్రి ఉత్సవాలలో దాతల భాగస్వామ్యంకై పూర్తి వివరాలకు చైర్మన్ ఫోన్ నెంబర్ 9182581579 సంప్రదించాలని కోరారు.




## ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్.

నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22. (వార్త వేదిక సూర్య): ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద సంఘటన స్థలాన్ని (నాగర్ కర్నూల్ జిల్లా ,దోమలపెంట) జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరథ్ చంద్ర పవార్ లు శనివారం సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రమాదం జరగడానికి గల కారణాలు, తదితర వివరాలను వారు అక్కడ ఉన్న ఇంజనీర్లు, ప్రమాదం నుండి బయటపడ్డ వారితో అడిగి తెలుసుకున్నారు.

దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఏసిపి మౌనిక ఇతర అధికారులు ఉన్నారు.










# ఎస్ఎల్ బిసి సొరంగం సంఘటన దురదృష్టకరం

- రాష్ట్ర ప్రభుత్వం రిస్క్యూ టీం లతో సర్వశక్తులు ఒడ్డుతోంది
- అవసరమైన వైద్య సేవల కోసం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాం
- లోపలి బాగంలో వెంటిలేషన్ కు ఇబ్బంది లేదు
- ప్రపంచంలోనే టన్నెల్ తవ్వకంలో రాబిన్ సంస్థ పేరెన్నికగలది
- సంఘటన స్థలం నుంచి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22.(వార్త వేదిక సూర్య): ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద



ఎస్.ఎల్.బి.సి టన్నెల్ తవ్వకాలలో ప్రమాదం జరి గిందన్న విషయం తెలుసుకుని హు టాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నారు.సంఘటనా స్థలిని పరిశీ లించడంతో పాటు లోపట చిక్కుకు న్న వారిని కాపాడడం కోసం అవ సరమైన చర్యలు తీసుకునేందుకు గాను దోమలపెంటలోని జే. పి గెస్ట్ హౌస్ లో సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి తెలంగాణా అగ్నిమాపక,రిస్క్యూ టీం డి. జి నారాయణ రావు,ఐ. జి సత్యనారాయణ నాగర్ కర్నూల్ కలెక్టర్ తో పాటు రాబిన్ సంస్థ కు చెందిన లెన్ మైనార్డ్ తో సమీక్ష సమావేశం నిర్వ హించారు. అనంతరం జరిగిన విలే కరుల సమావేశంలో మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సొ రంగంలో చిక్కుకున్న మిగిలిన ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడ డం కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వశ క్తులు ఒడ్డి పని చేస్తుందన్నారు.

అందు కోసం ఇప్పటికే సింగరేణి కి చెందిన రిస్క్యూ టీం లు రంగంలో కి దిగాయని ,భారత ఆర్మీ కి చెంది న రిస్క్యూ టీం లతో తాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లా డామని ఈ రాత్రి వరకు ఆ టీం ఇ క్కడికి చేరుకుంటుందని ఆయన వెల్లడించారు. అంతే గాకుండా టన్నెల్ వద్ద ప్రమాదాలు సంభవించినప్పుడు రంగంలోకి దిగి కాపాడే టీంలతో కుడా మాట్లాడినట్లు ఆ యన తెలిపారు.ఈ మధ్య కాలం లో ఉత్తరఖండ్ రాష్ట్రంలో ఈ తర హా సంఘటన చోటు చేసుకున్న ప్పుడు రంగంలోకి దిగి ప్రాణా పా యం లేకుండా కాపాడిన టీం ను కుడా రంగంలోకి దింపనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లతో పాటు ఉన్న త స్థాయి ప్రభుత్వ యంత్రాంగం ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకుగాను ఎప్పటికప్పుడు సమాలోచనలు చేస్తూ సమిష్టి నిర్ణయం తీసుకుంటున్నామన్నారు

టన్నెల్ తవ్వకాలు మొదలు పెట్టిన ఏజెన్సీ నిర్వాహకులు చెప్పే కథనం ప్రకారం అకస్మాత్తుగా లోపటికి నీ రు,మట్టి 8 కిలోమీటర్ల మేర రావ డంతో ఈ ప్రమాదం చోటుచేసు కుందని భావించాల్సి ఉందన్నారు

రోజువారీగా పని మొదలు పెట్టినట్లే ఈ ఉదయం 8 గంటలకు పని మొదలు పెట్టిన 30 నిమిషాలలోనే ఈ సంఘటన ఉత్పన్నమౌడంతో వెంటనే నిర్వాహకులు పనిని నిలి పి వేసి బయటకు రావడంతో పా టు వీలున్నంత వరకు సిబ్బందిని బయటకు తీసుకొచ్చారన్నారు.

ఏదైతే టన్నెల్ బోర్ మిషన్ T.B. M ,వద్ద పని మొదలు పెట్టారో అక్కడికి నీరు,మట్టి చేరుతుండడం తో పాటు ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మిషన్ మీద ఉన్న వా రు,వెనుక భాగంలో ఉన్న వారు బయటకు రాగలిగారని మిషన్ ముందు భాగంలో ఉన్న వారు అందులో చిక్కుకున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.

***

అగ్నిమాపక డి.జి నారాయణ రా వు ఆధ్వర్యంలో రీస్క్యూ టీం పని చేస్తుండగా ఐ. జి సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బృందాలు సహాయ సహకారాలు అందిస్తున్నా యాన్నారు. ఇప్పటికే వైద్య బృం దం అంబులెన్స్ లను సిద్ధంగా ఉం చామన్నారు. నీటిపారుదల శాఖా ధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారిని కాపా డేందుకు చేపడుతున్న చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు. అయితే వెంటిలేషన్ కు ఇబ్బంది లేదన్నా రు. టన్నెల్ తవ్వకంలో రాబిన్ సంస్థ ప్రపంచ స్థాయిలో పేరెన్ని కగన్నదన్నారు. లోపట చిక్కుకున్న ఆ ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడమే ప్రభుత్వం ముందున్న సవాల్ అని మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమాదంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మందిలో ప్రాజెక్ట్ ఇంజినీర్,సైట్ ఇంజినీర్ తో పాటు ఇద్దరు మిషన్ ఆపరేటర్లు, నలుగురు వర్కర్లు ఉన్నారని ఆయ న వివరించారు. వారి వివరాలను ఆయన మీడియా కందించగా వారి వివరాలు ఇలా ఉన్నాయి.

**ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో చిక్కుకున్న కార్మికులు వీరే..!**

ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో 14 కి. మీ. వద్ద కార్మికుల చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇందులో 43 మంది బయటికి రాగా.. ఏడుగురు లోపల చిక్కుకున్నారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. గుర్బీత్ సింగ్ (PJ), సన్నీత్సింగ్ (JK), శ్రీనివాసులు (UP), మనోజ్ రూబెన (UP), సందీప్, సంతోష్, జట్కా హీరాన్ (JR). వీరి ఆచూకీ ఇప్పటి వరకు తెలియరాలేదు. ఈ ఘటనపై రాష్ట్ర మంత్రులు, పలువురు నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య) మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల పాత్రలను పోషించారు. కలెక్టర్గా మోక్ష, ఎమ్మెల్యేగా జిల్లా దీక్షిత్,డీఈవోగా రఘునం చైతన్య, ఎంఈఓగా శ్రీజ,ప్రధానోపాధ్యా యులుగా సిలువేరు సతీష్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్గా వర్షిత మరియు ఇతరులు ఉపాధ్యాయులుగా తమ పాత్రలను చక్కగా పోషించారు. చివరకు అత్యుత్తమ బోధన గావించిన



విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని,నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, ఈనాటి విద్యార్థులు భవిష్యత్తులో వివిధ రంగాలలో రాణిస్తారని,మన ఉద్యోగ బాధ్యతలను మనం మనస్ఫూర్తిగా నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు.

ఈ స్వ పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు వై. మంజులత, కొండ శ్రీనివాస్, మీనా,అమీనా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లాభాపేక్ష లేకుండా సమాజ సేవ చేసే వ్యక్తి అరిఫ్

**వినియోగదారుల అభివృద్ధికి తగినట్లుగా స్టీల్ రైలింగ్ ఇండస్ట్రీని ప్రారంభించడం అభినందనీయం.**

**ఆరిఫ్ స్టీల్ ఇండస్ట్రీని ప్రారంభించిన ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,**

నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 22. (వార్త వేదిక సూర్య): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రతి ఇంట్లో స్టీల్ రైలింగ్ డిజైనింగ్ లో ఆరిఫ్ పనితనం కనిపిస్తుందని ఎఐసి సి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డిలు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆరిఫ్ మెటల్ అండ్ స్టీల్ ఫ్యాబ్రికేషన్ వర్క్స్ ఇండస్ట్రీని ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం బజార్ కు చెందిన ఆరిఫ్ జీవితంలో ఎంతో కష్టపడి ఈ స్థాయికి రావడంతో పాటు తనతో మరో వంద మందికి పని కల్పించనందుకు వారిని అభినందించారు. నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా 40 ఏళ్ల అనుభవంతో ఆరిఫ్ పనితీరు ఉంటుందని అన్నారు. తనకు వచ్చిన లాభంలో సగం పేద ప్రజల సేవకు వినియోగించడంలో ముందు భాగంలో ఉండడం హర్షనీయమన్నారు. మహా నగరాలకు దీటుగా నివాసాలలో ఏర్పాటు చేసుకునే మెటల్, స్టీల్ ఫ్యాబ్రికేషన్‌కు సంబంధించి అధునా తన డిజైన్లతో నూతన ఇండస్ట్రీని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని పట్టణ ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోలగాని బాలు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, ఆరిఫ్ స్టీల్ ఇండస్ట్రియల్ నిర్వాహకులు ఆరిపోద్దిన్, ఆర్గనైజర్ షేక్ అహ్మద్ అలీ, మీరా భాష, కమురుద్దీన్, దండ వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రిటైర్డ్ ఎస్సై అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 22 (వార్తా వేదిక సూర్య): నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ..నారాచంద్రబాబు నాయుడు ని తెలంగాణ గడ్డ పై తరిమి కొట్టినం మల్లి వస్తే తన్ని తరిమి కొడుతాం అని గుంటకండ్ల జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు అన్నందుకు నిరసనగా నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. జగదీష్ రెడ్డి సిగ్గు లేకుండా స్థాయి మరిచి పోయి ఆలా మాట్లాడినందుకు బేషరతుగా చంద్రబాబు నాయుడు కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ని తెలంగాణ గడ్డ పై హైదరాబాద్ కేంద్రంగా పార్టీని ఆనాడు ఎన్టీఆర్ స్థాపించి అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి భారతదేశ వ్యాప్తంగా పేరొందిన నాయకుడిగా గుర్తింపు పొందడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రము మీ సొత్తు కాదు బిడ్డ జగదీశ్వర్ రెడ్డి త్వరలో అదే చంద్రబాబు నాయుడి నాయకత్వంలో నల్గొండ గడ్డ పై లక్ష మందితో సభను పెట్టడానికి సమాయత్తం అవుతున్నాము. దమ్ముంటే కాచుకో అని డిమాండ్ చేస్తున్నాము.రాష్ట్ర నాయకులూ తుమ్మల మధుసూదన్ రెడ్డి, ఎల్ వి యాదవ్ లు మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ ని శ్రీ స్వర్గీయ ఎన్ టి ఆర్ స్థాపించి ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో దొరల గడీల పాలనను అంతమొందించి బడుగు, బలహీన, దళిత వర్గాలను రాజకీయంగా, సామాజికంగా, అత్యున్నత స్థాయి కల్పించిన మహా నాయకుడు ఎన్టీఆర్. చంద్రబాబు నాయుడు గారు ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాన్ని హైదరాబాద్ కేంద్రంగా



చేసుకొని ప్రపంచ స్థాయిలో తెలంగాణ ఆర్థిక స్థితి గతులను బలోపేతం చేసిన నాయకుడు. తెలంగాణ పేరు మీద అధికారంలోకి వచ్చి ఆ సంపాదనను దోచుకొని, దాచుకొని విర్రవీగుతున్న BRS నాయకులూ సిగ్గు ఎగ్గూ లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలుగు ప్రజలు తరిమి తరిమి కొడుతారని మీ గురువు కొడుకు ఒక్క మాట మాట్లాడినందుకు తెలంగాణ ప్రజలు ఇంటికి పంపారని, ఇక నైనా తిక్క తిక్క మాటలు మాట్లాడటం బంద్ చేసి బేషరతుగా నారాచంద్రబాబు నాయుడు గారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.

ఈ కార్యక్రమం లో నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, ఆకునూరి సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, తేలు అన్న రవి, బక్కతోళ్ళ ఇస్తారి, జంపాల చంద్రశేఖర్, గోగుల నాగరాజు, కొండేటి దయాకర్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

